మానేరు **జనత** ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

13.4.2026 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 353 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## ముంబైపై బెంగుళూరు అద్భుత విజయం





## మహిళా రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతివ్వండి

- పార్లమెంటులో రాజ్యాంగ సవరణకు మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి
- ఈ బిల్లు ఆమోదానికి మీ మద్దతు అత్యంత కీలకం
- అందరం ఏకతాటిపై నిలిచి మహిళల పట్ల మన బాధ్యతను చాటుకుందాం
- పార్లమెంటు ఉభయ సభల్లోని అన్ని పార్టీల నాయకులకు ప్రధాని మోడీ లేఖ

04

# శాంతి చర్చలు విఫలం

- అమెరికా, ఇరాన్ పరస్పర నిందారోపణలు
- ఇరాన్‌కు బంపర్ ఆఫర్ ఇచ్చాం- అణు కార్యక్రమం ఆపాలన్నాం వాళ్లు నో చెప్పారు..
- ట్రంప్ మాట్లాడాను అయినా చర్చలు విఫలమయ్యాయి
- ప్రస్తుతం బంతి ఇరాన్ కోర్టులో ఉంది
- ఆఫర్‌పై ఏం చేస్తుందో చూడాలి: జేడీ వాన్స్
- అమెరికా డిమాండ్లు అన్యాయం అవి మార్చుకోవాలి
- ఒకే సెషన్‌తో ఒప్పందం కుదరదు : ఇరాన్ ప్రకటన



అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమ య్యాయి. పాకిస్తాన్ రాజధా ని ఇస్లామా బాద్ లో ఈ చర్చలు జరిగాయి. అమెరికా తరపున ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ నాయకత్వం వహించారు. ఇరాన్ తరపున ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ చర్చలు ఏకంగా ఇరవై ఒక్క గంటల పాటు కొనసా గాయి. అయినప్పటికీ ఎలాంటి ఒప్పందం కదరలేదు.

## హార్ముజ్ సంగతి తేలుస్తా

- ఇరాన్‌కు ఆయుధాలివ్వొద్దు
- ఇబ్బందులు తప్పవ్
- చైనా రహస్య సహకారం మానెయ్యాలి: ట్రంప్ హెచ్చరిక



## హార్ముజ్ మాదే

- ఈ సుడిగుండం జోలికొస్తే ఊరుకోం
- మా డ్రోన్ల నిరంతర నిఘా
- ఎవరికైనా ప్రాణాంతకమే
- ఇరాన్ తీవ్ర హెచ్చరిక



## ఆశాభోంస్లే ఇకలేరు

### మూగబోయిన గానకోకిల

- తీవ్రమైన అలసట, ఛాతీ ఇన్ఫెక్షన్తో అనారోగ్యం
- ముంబైలోని బ్రీచ్ కాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత
- 20కి పైగా భాషల్లో 12000 పాటలు పాడిన గాన కోకిల
- పద్మవిభూషణ్, దాదా ఫాల్కే అవార్డులతో జాతీయ స్థాయి గుర్తింపు
- వంటల్లోనూ మేటిగా నిలిచిన ఆశ
- ఆమె మృతిపై ప్రముఖుల సంతాపం

.. వివరాలు 2లో

### ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి

# కాంగ్రెస్ దోపిడీ



03

## పొత్తులు మాకు కలిసి రావు ఒంటరిగానే పోటీ

- సమన్వయ లోపంతో దెబ్బతిన్నాం.. లోపాలు సవరించుకుంటాం
- కేసీఆర్ ఏ బాధ్యత అప్పగిస్తే అందులో నిమగ్నమవుతా
- మే, జూన్ నెలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం... గెలుపు గుర్రాలకే టికెట్లిస్తాం
- డీలిమిటేషన్తో పార్టీలో మరిన్ని అవకాశాలు
- అవినీతి కాంగ్రెస్ సర్కార్‌ను గద్దె దింపే వరకు అలుపెరుగని పోరాటం చేస్తాం
- మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- మంచిర్యాలలో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్

ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ దోపిడీ, కుంభకోణాలను ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు పార్టీ శ్రేణులతో పాటు ప్రజలంతా సంఘటితం కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. రాబోయే సంవత్సరం పూర్తిగా ఉద్యమాలతో కదం తొక్కనున్నట్లు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా, రేవంత్ రెడ్డి సర్కార్ దోపిడీకి వ్యతిరేకంగా 2027 జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు.




# ఇంటర్‌లో అమ్మాయిలే టాప్

- ఫలితాలు విడుదల చేసిన కేకే, యోగితా రాణా, దేవసేన
- గత ఏడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత శాతం
- 33 బీసీ గురుకులాల్లో వంద శాతం ఉత్తీర్ణత
- సీనియర్ ఇంటర్‌లో ఎనిమిది మందికి రాష్ట్ర ర్యాంకులు
- 41 ఎస్సీ గురుకులాల్లో వంద శాతం ఉత్తీర్ణత
- ఫెయిలై ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య

వివరాలు 2లో

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఆదివారం ఇంటర్ బోర్డు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, దేవసేనతో కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది మొత్తం 9,70,075 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇంటర్ ఫస్టియర్లో 3,23,807 మంది, సెకండియర్లో 3,58,490 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్లో 74.40 శాతం బాలికలు, 57.69 శాతం బాలురు ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్లో 78.65 శాతం బాలికలు, 62.50 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించారు.

# కాళేశ్వరం పనులు స్పీడప్

- పర్యవేక్షణకు స్టీరింగ్ కమిటీ
- వారం రోజుల్లో డిజైన్ పూర్తి చేయాలి
- కాళేశ్వరం పునరుద్ధరణ పనులపై సమీక్షలో మంత్రి ఉత్తమ్ ఆదేశాలు



02

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ పనులు వేగవంతం చేసేందుకు నీటిపారుదల రంగ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహ్రా కన్వీనర్ గా ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు.



# విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై కమిటీ వేస్తాం

- డిస్కంలు ప్రైవేటీకరించం
- విద్యుత్ జేఏసీ నేతలతో డిప్యూటీ సీఎం భట్టి
- ఆర్టిజన్లు సమ్మె విరమించాలి
- అప్పుడే డిమాండ్లపై ఆలోచిస్తాం
- విద్యుత్ ఇంజనీర్ల ఉద్యోగ సంఘాలతో డిప్యూటీ సీఎం భట్టి

వివరాలు 2లో

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీనియర్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని ఇంధన శాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రిభట్టివిక్రమార్క తెలిపారు. ఆదివారం ఉదయం ఇక్కడి ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు వారి సమస్యలపై భట్టితో సమావేశమయ్యారు.



# ఆశాభోంస్లే ఇకలేరు

**మూగబోయిన గానకోకిల**

**తీవ్రమైన అలసట, ఛాతీ ఇన్ఫెక్షన్తో అనారోగ్యం**

**ముంబైలోని బ్రీచ్ కాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత**

**20కి పైగా భాషల్లో 12000 పాటలు పాడిన గాన కోకిల**

**పద్మవిభూషణ్, దాదా ఫాల్కే అవార్డులతో జాతీయ స్థాయి గుర్తింపు**

**వంటల్లోనూ మేటిగా నిలిచిన ఆశ.. ఆమె మృతిపై ప్రముఖుల సంతాపం**

**ముంబయి:** భారతీయ సంగీత ప్రపంచంలో ఒక అద్భుత స్వర శకం ముగిసింది. దిగ్గజ గాయని, పద్మ విభూషణ్ గ్రహీత ఆశా భోంస్లే (92) ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు. శనివారం సాయంత్రం తీవ్రమైన అల ఎట, ఛాతీ ఇన్ఫెక్షన్తో ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రి లో చేరిన ఆమె, పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తొలుత ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వార్తలు వచ్చినప్పటికీ, ఆదివారం మధ్యాహ్నం ఆమె కుమారుడు ఆనంద్ భోంస్లే మరణవార్తను అధికారికంగా ధ్రువీకరించారు. ఎనిమిది దశాబ్దాల పాటు 20కి పైగా భాషల్లో దాదాపు 12000 పాటలతో కోట్లాది మందిని అలరించిన ఆమె మరణంతో బాలీవుడ్ సహా భారతీయ చిత్ర పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, భారతరత్న లతా మంగేష్కర్ సోదరి అయిన ఆశా భోస్లే అంతిమ సంస్కారాలు సోమవారం ముంబైలోని శివాజీ పార్క్ పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించను న్నారు. ఆమె మృతికి పీఎం మోడీ సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేస్తూ, సంగీత ప్రపంచం ఒక ధ్రువతారను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం పనులు స్పీడప్

**పర్యవేక్షణకు స్టీరింగ్ కమిటీ .. వారం రోజుల్లో డిజైన్ పూర్తి చేయాలి**

**కాళేశ్వరం పునరుద్ధరణ పనులపై సమీక్షలో మంత్రి ఉత్తమ్ ఆదేశాలు**



**హైదరాబాద్ :** కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ పనులు వేగవంతం చేసేందుకు నీటిపారుదల రంగ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహ్రా కన్వీనర్ గా ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ఈ కమిటీ వారానికి రెండు సార్లు సమావేశమై ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమావేశా ల్లో పాల్గొని పురోగతిని సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. కాళేశ్వరం పునరుద్ధరణ అంశంపై ఆదివారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధింత అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ విజిలెన్స్ కమిషన్ ఇప్పటికే మూడు బ్యారేజీల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. బ్యారేజీల నిర్మాణాల్లోని మస్యలు ఒకే విధంగా ఉన్నాయని అన్నారు. కాళేశ్వరం ఎత్తి పోతల ప్రాజెక్చుటు మరమ్మతుల పూర్తి ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను కీలకంగా పరిగణించాలని అధికా రులను మంత్రి ఆదేశించారు. నిర్దేశిత గడువులోనే అన్నా రం, సుందిళ్ల పనులు చేయలని చెప్పారు. మేడిగడ్డను కొం తభాగన్నీ పూర్తి చేయగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**వారం రోజుల్లోగా డిజైన్లు పూర్తి చేయాలి**

కొత్త డిజైన్ల బాధ్యతనుప్రభుత్వం ఇప్పటికే డిజైన్ కన్సల్టెంట్గా ఏఎస్ఆర్ఏ ఇండియాను ఎంపిక చేసిందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. డిజైన్ బృందం రాత్రింబవళ్లు పనిచేసి వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆయన ఆదేశిం చారు. డిజైన్ సిద్ధమైన వెంటనే సెంట్రల్ వాటర్ కమిషన్ కు ఆమోదం కోసం పంపాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. సెక్రటరీ పరిక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపులో ఉండాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కన్సల్టెంట్లకు మంత్రి ఉత్తమ సూచించారు. డిజైన్ ప్రక్రియకు సంబంధించిన భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయనాలు సమగ్రంగా జరపనున్నట్లు తెలిపారు. అవసరమైన అన్ని పరీక్షలు, డేటా అత్యవసర ప్రాధాన్యంతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అత్యధిక ప్రాధాన్యంపుణె లోని కేంద్ర జల మరియు విద్యుత్ పరిశోధనా సంస్థ ఈ పరీక్షలు, అధ్యయనాల బాధ్యత వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ సంస్థ కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులను అత్యున్నత ప్రాధాన్యంగా పరిగణించాలని అన్నారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కేంద్ర జల కమిషన్తో సమన్వయం చేసి అవసరమైన అనుమతులు పొందాలని ఆయన సూచించారు. సీడబ్ల్యూ పీఆర్ఎస్ సిబ్బంది 45 రోజుల పరీక్షల కాలంలో నిరంతరం ప్రాజెక్ట్ స్థలాల్లో ఉండాలని ఆదేశించారు. ఎల్ అండ్ టీ తమ క్యాంపులు, మెస్ సదుపాయాలు, లాజిస్టిక్స్ను తక్షణమే పునరుద్ధరిం చాలని ఆయన చెప్పారు. ఇంజినీర్లు, టెక్నీషియన్లు, రిగ్ ఆపరేటర్లకు వ సతి, ఆహార సమస్యలు రాకుండా చూడాలని ఆయన సూచించారు.ఇసుక తొలగింపు, భూభౌతిక పరీక్షలు, సైట్ సిద్ధం పనులు అన్ని ఏజెన్సీల పూర్తి సహకారం తో నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ప్రతి అంశాన్ని సక్రమంగా నమోదు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, నీటిపారు దల శాఖా సలహాదారుడు ఆదిత్య దాస్ నాథ్, జాయింట్ సెక్రటరీ కే శ్రీనివాస్, టన్నెల్ నిపుణులు పరిక్షిత్ మెహ్రా, ఈఎన్.సిలు రమేష్ బాబు, శ్రీనివాస్ లతో పాటు సీడబ్ల్యూ. సీఆర్ఎస్ ఆదనపు డైరెక్టర్ సెల్వా బాలన్ పాల్గొన్నారు

# ఇంటర్‌లో అమ్మాయిలే టాప్

**ఫలితాలు విడుదల చేసిన కేకే, యోగితా రాణా, దేవసేన**

**గత ఏడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత శాతం**

**33 బీసీ గురుకులాల్లో వంద శాతం ఉత్తీర్ణత**

**సీనియర్ ఇంటర్‌లో ఎనిమిది మందికి రాష్ట్ర ర్యాంకులు**

**41 ఎస్సీ గురుకులాల్లో వంద శాతం ఉత్తీర్ణత**

**ఫెయిలై ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య**




హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఆదివారం ఇంటర్ బోర్డు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, దేవసేనతో కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది మొత్తం 9,70,075 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇంటర్ ఫస్టియర్లో 3,23,807 మంది, సెకండియర్లో 3,58,490 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్లో 74.40 శాతం బాలికలు, 57.69 శాతం బాలురు ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్లో 78.65 శాతం బాలికలు, 62.50 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలు విడుదల చేసిన అనంతరం కే. కేశవరావు మాట్లాడుతూ.. పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు చింతించొద్దన్నారు. పరీక్షల్లో పాసైన విద్యార్థు లకు శు భాకాంక్షలు తెలిపారు. పుస్తకంలో ఉన్న దాన్ని అర్థం చేసు కోవడమేకాదు, బయట ప్రపంచాన్ని సైతం అర్థం చేసుకోవడమే పూర్తి నాలెడ్జ్ అన్నారు. తదుపరి సప్లమెంటరీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు.

**గత ఏడాదితో పోలిస్తే పెరిగిన పాస్ పర్సంటేజ్..**

గత ఏడాది ఇంటర్ ఫలితాలు చూసుకుంటే ఈ సారి పెరిగింది. గత ఏడాది మొదటి సంవత్సరంలో 66.91 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ఈ సారి 0.4 శాతం పెరిగి 66.94 శాతం ఉంది. అదే విధంగా గత ఏడాది ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 72.43 శాతం ఉండగా ఈ సారి అది 3 శాతం పెరిగి 75.61శాతంగా ఉత్తీర్ణత సాధించారు.

**ఫలితాల్లో బాలికలదే పైచేయి**

ఇంటర్ మొదటి ఏడాది 3,23,807 మంది విద్యార్థులు పాస్ కాగా వీరి ఉత్తీర్ణత 66.20 శాతంగా ఉంది. కాగా బాలురలో పొల్చితే బాలికలే 74.40 శాతంగా ఉత్తీర్ణత సాధించారు. బాలురు 57.69 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక ఇంటర్ రెండో సంవత్సరం 3,58,490 మంది విద్యా ర్థుల ఉత్తీర్ణత పాస్ అయ్యారు. బాలురు, బాలికల ఉత్తీర్ణత శాతం 70. 58 శాతం ఉండగా వీరిలో బాలికల ఉత్తీర్ణత 78.65 శాతం, బాలుర ఉత్తీర్ణత 62.50 శాతం ఉంది. ఫస్ట్, సెకండ్ ఇయర్ కలిపి ఫలితాల్లో బాలికలే పైచెయ్యి సాధించారు.

**ఫస్ట్ ప్లేస్లో మేడ్చల్..**

ఇంటర్ మొదటి, ద్వీతీయ సంవత్సరంలో మేడ్చల్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఫస్ట్ ఇయర్లో మొదటి మూడు జిల్లాలు మేడ్చల్ 17.31 శాతం, రంగారెడ్డి 76.38 శాతం, జయశంకర్ భూపా లపల్లి 73.04 శాతం ఉత్తీర్ణత సాధించాయి. చివరి మూడు జిల్లాలు కామారెడ్డి 49.40 శాతం, మహబూబాబాద్ 49.11 శాతం, రాజన్న సిరిసిల్ల 49.05 శాతం ఉత్తీర్ణత సాధించా యి. ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మొదటి మూడు జిల్లాలు వరసగా మేడ్చ ల్ 82.73 శాతం, జయశంకర్ భూపా లపల్లి 82.34 శాతం, కుమురం భీం ఆసి ఫాబాద్ 82.16 శాతం ఉత్తీర్ణత సాధిం చాయి. చివరి మూడు జిల్లాలు ఆదిలా బాద్ 62.50 శాతం, వరంగల్ 60.80 శాతం, రాజన్న సిరిసిల్ల 58.69 శాతం ఉత్తీర్ణత సాధించాయి. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం బాగానే ఉంది. బీసీ వెల్ఫేర్ కళా శాలల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 86శాతం (జనరల్) ఉ త్తీర్ణత నమోదు కాగా.. ఒకేష నల్లో 96శాతంగా ఉంది. ద్వితీయ ఇం టర్లో (జనరల్) 90శాతం నమోదు కాగా.. ఒకేషనల్లో 98శాతంగా ఉంది. కేజీబీవీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 72శాతం, ఒకేషనల్లో 86 శాతం ఉత్తీర్ణత కాగా.. సెకండ్ ఇయర్ 82శాతం, ఒకేషనల్లో 94 శాతంగా ఉంది. ప్రైవేటు అన్ ఎయిడెడ్ కాలేజీల్లో ప్రథమ సంవత్స రంలో జనరల్ 77శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్లో 65 శాతంగా ఉంది. ద్వితీయ ఇంటర్లో 71 శాతం రెగ్యులర్ ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేష నల్ లో 51 శాతంగా ఉంది. సోషల్ వెల్ఫేర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్టియర్లో ఉత్తీర్ణత శాతం 77.66 కాగా.. ద్వితీయ ఇంటర్లో 86.79శాతం ఉత్తీర్ణత నమోదు అయింది.

**వాట్సాప్ లోనూ ఫలితాలు..**

ఇంటర్ ఫలితాలను ఈసారి వాట్సాప్ లోనూ చూసుకునే అవకా శంను ఇంటర్ బోర్డు అధికారులు కల్పించారు. ఇందుకు స్మార్ట్ఫోన్ల లో 80969 58096 నంబరు సేవ్ చేసుకొని, దానికి హాయ్ అని మెసేజ్ చేసి బీఐఈ ఎగ్జామ్ రిజల్ట్ అని టైప్ చేయడం ద్వారా రిజల్ట్స్ను చెక్ చేసుకోవచ్చు. బీసీ వెల్ఫేర్ విద్యార్థుల్లో ఫస్టియర్ జనరల్లో 86 శాతం సెకండియర్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీల్లో ప్రథమ సంవత్సరం 72 శాతం, ద్వితీయ సంవత్సరం 71 శాతంపాసయ్యారు. ప్రైవేటులో ఫస్టియర్లో 77 శాతం, సెకండియర్లో 71 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**మే 13 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు..**

రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్తో పాటు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీ క్షల కోసం ఫీజు చెల్లింపును నేటి నుండి (ఆదివారం) దరఖాస్తులు స్వీకరిస్తామని అధికారులు తెలిపారు. ఈ నెల 20న చివరి తేదీగా ప్రక టించారు. రెగ్యులర్ విద్యార్థులతో తదుపరి చదువులకు వెళ్లేందుకు వీలుగా సప్లిమెంటరీ పరీక్షలు సైతం త్వరగా నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ యోగితా రాణా తెలిపారు. పరీక్షషెడ్యుల్ సైతం రిలీజ్ చేశారు. వచ్చే నెల 13 పరీక్షలు ప్రారంభం కాగా 21 తేదిన ముగి స్తాయని, పరీక్షలు రెండు సెషన్లో నిర్వహిస్తామని వెల్లడించారు. మొదటి సంవత్సరం వారికి ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం వారికి మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటలకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై కమిటీ వేస్తాం



**డిస్కంలు ప్రైవేటీకరించం**

**విద్యుత్ జేఏసీ నేతలతో డిప్యూటీ సీఎం భట్టి**

**హైదరాబాద్:** విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీనియర్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని ఇంధన శాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రిభట్టివిక్రమార్క తెలిపారు. ఆదివారం ఉ దయం ఇక్కడి ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు వారి సమస్యలపై భట్టితో సమావేశమయ్యారు. ఈ సందర్భం గా జేఏసీ నాయకులు విద్యుత్ డిస్కంలను ప్రైవేటు పరం చేస్తారన్న ప్రచారం జరుగుతున్నదని భట్టి దృష్టికి తీసుకువచ్చారు, ఈ సందర్భంగా స్పందించిన భట్టి విద్యుత్ డిస్కంలను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించ బోమని ఈ విషయా న్ని నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాల ని, అసత్య ప్రచారాలను ఖండించాలని సూచిం చారు. ఇంధన శాఖ దీర్ఘకాలం కొనసాగాలని అం దుకు అవసరమైన అన్ని చర్యలను ప్రజా ప్రభు త్వం చేపడుతుందని తెలిపారు. విద్యుత్ సంస్థ లను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉద్యో గుల జేఏసీ, అధికారులపై ఉందని తెలిపారు. 1912కు వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించి, మెరుగైన సేవలకు విద్యుత్ సంస్థలు చిరునామాగా నిలవాలని కోరారు. ఉద్యోగుల సమస్యలు ఇతర అంశాలను పరిష్కరించేందు కు ఉద్యోగ సంఘాలకు ప్రతినెల ఒక గంట పాటు సమయం కేటాయించేలా విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులను ఆదేశిస్తా మని తెలిపారు. మూడవ డిస్కం ఏర్పాటు, ఉ ద్యోగుల సర్దుబాటు, 2026 పీఆర్సీ, 2004 వరకు నియామకమైన వారికి పాత పెన్షన్ స్కీమ్ అమలు, రెగ్యులర్ ప్రమోషన్లు, రిక్రూట్మెంట్స్, ఆర్టిజన్ సమస్యలపై విద్యుత్ ఉద్యోగుల జేఏసీ భట్టి విక్రమార్కకు విజ్ఞాపన పత్రాన్ని అందజేసింది. కార్య క్రమంలో జేఏసీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్ రావు, కో కన్వీనర్ బీసీ రెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, సదానందం, స్వామి, రమేష్, అశోక్, సుధాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నాగ రాజు, సత్యనారాయణ, దయానంద్, శివశంకర్, జనప్రియ, మల్లయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్లు సమ్మె విరమించాలి

**అప్పుడే డిమాండ్లపై ఆలోచిస్తాం**

**విద్యుత్ ఇంజనీర్ల ఉద్యోగ సంఘాలతో డిప్యూటీ సీఎం భట్టి**

**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ఇంధన శాఖలో ఈ నెల 8 నుంచి కొనసాగుతున్న ఆర్టిజన్ల నిరవధిక సమ్మెకు ప్రభుత్వం సోమవారం డెడ్లైన్ విధించినట్టుగా తెలుస్తోంది. ఆర్టిజన్లు సమ్మె విరమిస్తేనే డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని, సమ్మెను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ ఇంజనీర్ల ఉద్యోగ సంఘాల నాయకులతో అన్నట్టుగా పలువురు ఇంజనీర్ల సంఘాల నేతలు పేర్కొంటున్నారు. విద్యుత్ ఇంజనీర్ల ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు ఆదివారం డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉద్యోగులకు పీఆర్సీ, మూడో డిస్కం కార్యాచరణ తదితర అంశాలుతో పాటు ఆర్టిజన్ల సమ్మె తదితర విషయాలు చర్చకు వచ్చినట్టుగా తెలుస్తోంది. ఆర్టిజన్ల సమ్మె విషయాన్ని ప్రస్తావించగానే.. ఆ సమ్మెతో మీకేం సంబంధం అని డిప్యూటీ సీఎం అన్నట్టుగా సమాచారం. ఇదిలా ఉండగా, సమ్మె విరమణకు మీరే మధ్యవర్తిత్వం వహించాలని, సమ్మె విరమిస్తేనే ఆర్టిజన్లతో చర్చిస్తామని డిప్యూటీసీ ఎం కరాఖండిగా తేల్చి చెప్పినట్టుగా తెలుస్తోంది. సోమవారం నాటికల్లా సమ్మె విరమించకుంటే ఆర్టిజన్లను టెర్మినేట్ చేస్తామని హెచ్చరించినట్టుగా విశ్వసనీయ సమాచారం.

**నేడు కార్మిక శాఖ ఆధ్వర్యంలో..**

ఆర్టిజన్లు తమన్యాయమైన డిమాండ్ల సాధనకు సమ్మెకు వెళ్తున్నట్టుగా ఈ నెల 8వ తేదీ కంటేవారం రోజులు ముందుగానే విద్యుత్ సంస్థలతో పాటు కార్మిక శాఖకు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ ముందస్తుగా నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై విద్యుత్ సంస్థలు, కార్మికశాఖనుంచి ఎలాంటిస్పందన రాకపోవడంతో గత్యంతరం లేక సమ్మెలోకి దిగినట్టుగా ఆర్టిజన జేఏసీ నాయకత్వం చెబుతోంది. సమ్మెలోకి దిగిన 8వ తేదీన 13న యాజమాన్యంతో చర్చించేందుకు ముందుకు రావాలని కార్మిక శాఖ కన్సోలేషన్ లెటర్ను అందజేసింది. అప్పటికే సమ్మెలోకి వెళ్ల డంతో.. సమ్మె కొనసాగుతోందని జేఏసీ స్పష్టం చేసింది. చర్చల కంటే ముందుగానే జెన్కో కేటీపీఎస్, కేటీపీపీ ప్రాజెక్టుల వద్ద దాదాపు 1800 మంది ఆర్టిజన్లకు నోటీసు లు ఇవ్వడం, ఆర్టిజన్ల మెడికల్ సౌకర్యాలను నిలిపివేయడం తదితర నిర్ణయాలను జెన్కో తీసుకోవడంతో సమ్మె ఒక్కసారిగా ఉ ద్రిక్తత పరిస్థితులకు దారితీసింది.

**కచ్చితమైన నిర్ణయం వస్తేనే...**

దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ వర్తింప జేయాలని, ఆర్టిజన్లను జేఎల్ఎంలుగా గుర్తించాలని తదితర డిమాండ్లతో చేపడు తన్న సమ్మెను ప్రభుత్వం కచ్చితమైన నిర్ణయం, హామీ ఇస్తేనే విరమిస్తామని జేఏసీ పేర్కొంటుంది. ఇప్పటికే మెడికల్ సౌకర్యాలు నిలిపివేయడం, జెన్కోలో నోటీసులు ఇవ్వడం వంటి చర్యలకు పూనుకున్నా ఎట్టి పరిస్థితుల్లో వెనక్కు తగ్గేది లేదంటూ, మా డిమాండ్లను అంగీకరిస్తేనే సమ్మె విరమిస్తామంటూ విద్యుత్ ఆర్టిజన్ల ఉద్యో గుల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. జెన్కోలో కూడా సమ్మె యథాతథంగా కొనసాగుతోందంటూ చెబుతున్నారు. సోమవారం (నేడు) కార్మిక శాఖ అధికారుల సమక్షంలో చర్చలు ఫలప్రదం అవుతాయా.. లేదో చూడాలి. ఈ చర్చల ఆధారం గానే సమ్మెపై కీలక నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

# ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ దోపిడీ

**పొత్తులు మాకు కలిసి రావు ఒంటరిగానే పోటీ**

**సమన్వయ లోపంతో దెబ్బతిన్నాం.. లోపాలు సవరించుకుంటాం**

**కేసీఆర్ ఏ బాధ్యత అప్పగిస్తే అందులో నిమగ్నమవుతా**

**మే, జూన్ నెలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం... గెలుపు గుర్రాలకే టికెట్లిస్తాం**

**డీలిమిటేషన్తో పార్టీలో మరిన్ని అవకాశాలు**

**అవినీతి కాంగ్రెస్ సర్కార్‌ను గద్దె దింపే వరకు అలుపెరుగని పోరాటం చేస్తాం**

**మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు**

**మంచిర్యాలలో మీడియాతో కేటీఆర్ చిచ్ చాట్**



**మంచిర్యాల :** ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ దోపిడీ, కుంభకోణాలను ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు పార్టీ శ్రేణులతో పాటు ప్రజలంతా సంఘటితం కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. రాబోయే సంవత్సరం పూర్తిగా ఉద్యమాలతో కదం తొక్కనున్నట్లు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా, రేవంత్ రెడ్డి సర్కార్ దోపిడీకి వ్యతిరేకంగా 2027 జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రా భివృద్ధి అతలాకు తలం కాగా ప్రజల జీవన విధానాలు ఛిద్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర సంపదను దోచుకోవడంతో పాటుగా పేదల భూములను అక్రమిస్తున్న రేవంత్ రెడ్డి పాలన కు వ్యతిరేకంగా ప్రజలంతా కదన రంగంలోకి దూకాలని పిలుపునిచ్చారు. అవినీతి మయమైన కాంగ్రెస్ సర్కార్ను గద్దెదింపేంతవరకు అలుపెరగనిపోరాటాలు చేయనున్నట్లు కేటీఆర్ హెచ్చరించారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. ప్రజలంతా బీఆర్ఎస్ పక్షంలో నిలబడి కేసీఆర్ను మ-రోసారి సీఎంను చేసేందుకు కంకణ బద్ధులై కదం తొక్కేందుకు సిద్ధమయ్యారని అన్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలోని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్చాట్ లో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానా లపై నిప్పులు చెరిగారు. నియోజకవర్గాల డీలిమిటేషన్తో రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు పెరగడంతో బీఆర్ఎస్కు భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు రానున్నాయ నే ఆశాభావం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్పై ఇప్పుడు ఉన్న సమాన రేషియోలో విభజన జరిగితే ఎలాంటి అభ్యంతరా లు అవసరం లేవని తెలిపారు. బీఆర్ఎస్ ఎప్పటిలాగే ఒంటరిగానే పోటీ చేసి విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తులు పెట్టుకోమని, పొత్తులు తమకు కలిసి రావని స్పష్టం చేశారు. అలాగే ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు ప్రకటిం చారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎమ్మెల్యేలను మార్చగలిగితే తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. బీజేపీ తో ఎట్టి పరిస్థితుల్లోనూ కలిసి పోటీ చేయమని తేల్చిచెప్పారు. ఈసా రి ఎన్నికల్లో గెలుపు గుర్రాలే ముఖ్యమని ఈ అంశంలో ఎలాంటి మొహమాటం పార్టీకి లేదని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కొన్ని లోపా లను కేటీఆర్ ఈ సందర్భంగా బహిరంగంగానే అంగీకరించా రు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయ కత్వాన్ని సమన్వయం చేసుకోవడంలో విఫలమయ్యారని చెప్పా రు. కరీంనగర్, నిజామా బాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి లక్షలాది మంది కార్మికులు గల్ఫ్ దేశాల్లో ఉన్నప్పటికీ, వారి ప్రయోజనాల కోసం సరైన గల్ఫ్ పాలసీని తీసుకురాలేకపోయామని వెల్లడించారు. అభివృద్ధి సంక్షేమంలో కొన్ని రంగాల్లో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో లోపాలు తలెత్తాయన్నారు.

### తుమ్మిడి హెట్టి ఎక్కడుందో రేవంత్ రెడ్డికి తెలుసా?

రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రాణహిత ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర నుండి అభ్యంతరాలు ఉన్నప్పటికీ బడ్జెట్ లో నిధులు కేటాయించడం విచిత్రమని కేటీఆర్న్యు బట్టారు. తుమ్మిడిహెట్టి ఎక్కడుందో తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టుపై ప్రకటనలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. చెన్నూ రు ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రతిష్టాత్మ కంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును రేవంత్ రెడ్డి కూలేశ్వరం అనడం పట్ల రైతాంగం ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. కాళేశ్వరం జలాలతోనే పంటలు పండుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వానికి చిత్త శు ద్ధి ఉంటే 2021- 2022 నుంచి పంటల దిగుబడి లెక్కలు తీయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ పథకాలనుచూసి ఓర్వలేక అసమర్థ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసభ్య పదజాలంతో దూషిస్తున్నరని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతు బంధు, రైతు రుణమాఫీ సక్రమంగా అమలు కాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ అందక విద్యార్థులు కష్టాలు పడు తున్నారని,రేవంత్రెడ్డిపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా తగ్గుతున్నదని చెప్పారు. జైలుకు వెళితేనే సీఎం అవుతా రనేది ఒక భ్రమరేవంత్ రెడ్డి లాంటి నాయకుల్లో ఉందని కేటీఆర్ దుయ్యబట్టారు. నలభై ఏళ్ల క్రితం అలాం టి రాజ కీయ సంస్కృతి లేదని, తాము హత్యలు చేసి అక్ర మాలు చేసి జైళ్లకు వెళ్లేంత దుర్మార్గులంకాము అని అన్నారు.

### దమ్ముంటే రేవంత్ రెడ్డి బావమరిదిపై సిట్ విచారణ జరపాలి

ఓపెన్ కాస్ట్ గనుల విస్తరణతో సింగరేణిలో కార్మికుల సంఖ్య తగ్గుతోందని కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ఏఐటీ యూసీ నేతలు తనను కలిసిన విషయాన్ని గుర్తు చేస్తూ, వారి సమస్యలపై చర్చించేందుకు హైదరాబాద్కు రావాలని ఆహ్వానించి నట్లు తెలిపారు. టీబీజీకేఎస్ కార్మిక సంఘాన్ని త్వరలోనే పునర్నిర్మించి, కొత్త నాయకత్వానికి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ..సింగరేణి సంపదను కాపాడాల్సింది పోయి.. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సైట్ విజిట్ సర్టిఫికెట్ తెచ్చి రేవంత్ రెడ్డి, ఆయన బావమరిది కలిసి వేల కోట్ల సింగరేణి సంపదను కొల్లగొడు తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ కి దమ్ముంటే నీ బామ్మర్దిపై సిట్, ఏసీబీ విచారణ జరిపించు అని సవాలు విసిరారు. బీజేపీ, కాంగ్రెస్ ఇద్దరూ తోడు దొంగలే అని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన బావమరిదితో కలిసి సింగరేణిని కొల్లగొడుతుంటే.. బీజేపీ అడ్డుకోకుండా కాపాడుతుందని తెలిపారు. కాంగ్రెస్ అవినీతిపై ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా కేవలం మాటలు చెబుతు న్నారు తప్ప.. విచారణ జరిపించడం లేదని అన్నారు.

### క్యాతనపల్లిలో ప్రజాస్వామ్యం గెలిచింది

క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ప్రజలు తీర్పునిచ్చారని కానీమంత్రి వివేక్ అధికారమదంతో కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేశారని కేటీఆర్ తెలిపారు. పోలీసులను అడ్డం పెట్టుకుని అడ్డ మైన కేసులు పెట్టించి, బాల్క సుమ న్ ను జైలుకు పంపించారని పేర్కొ న్నారు. మంత్రి వివేక్ ఎన్ని అడ్డ దారులు తొక్కినా, ఎంత భయ పెట్టినా బీఆర్ఎస్ కౌన్సిలర్లు అదర లేదని అన్నారు. 51 రోజుల పాటు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా.. మొక్కవోని ధైర్యంతో అధికార బలానికి ఎదురొడ్డి నిలిచి బీఆర్ఎస్ కౌన్సిలర్లు పోరాటం చేసి ప్రజా స్వామ్య వ్యవస్థను గెలిపించారని అన్నారు.

### కేసీఆర్ ఏ బాధ్యత అప్పగి స్తే ఆ బాధ్యతలో నిమగ్నం అవుతా!

పదేళ్ల పాలనలో పార్టీకి ప్రజలకు మధ్య దూరం పెరి గిందని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుతం ఈ గ్యాప్ను తగ్గించేందుకు అన్ని విధా లుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్గా పార్టీ అధినేత చెప్పిన దానినే పాటిస్తానని అన్నారు. భారత రాష్ట్ర సమితిని బలోపేతం చేసే దిశగా పార్టీ చేపట్టనున్న కార్యాచరణ నను కూడా కేటీఆర్ వివరించారు. పార్టీని తిరిగి బలోపేతం చేసే దిశగా మే, జూన్ నెలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారం భిస్తామని, అలాగే కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్లో చేరడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ పార్టీ బలం బలం మరింత పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నిర్మా ణంపై మాట్లాడుతూ కార్యకర్తలతో నేరుగా కనెక్ట్ కావాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో తెలుగుదేశం లాంటి ఇతర పార్టీలలో ఉన్న సంప్రదాయాన్ని గుర్తిస్తూ, అక్కడి మంచి లక్షణాలను నేర్చుకుంటామని చెప్పారు. పార్టీలో ఎలాంటి ఆధిపత్య పోరు లేదు అందరం కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. నా వయసుకు మించిన పదవులను పార్టీ ద్వారా పొందినట్లు కేటీఆర్ చెప్పారు. కొత్తగా ఎలాంటి ఆశలు లేవు. కేసి ఆర్ ఏ బాధ్యత అప్పగిస్తే ఆ బాధ్యతను పార్టీ సైనికుడిగా నిర్వహిం చనున్నట్లు చెప్పారు.నేను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాత్రమే, కేసీఆర్ ఏ పని అప్పగిస్తే ఆపని చేయడమే నా కర్తవ్యం. మా పార్టీ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు ఎంత ప్రాధాన్యత ఉందో పార్టీలో నాకూ అంతే ఉంది కేసీఆర్ నిర్ణయమే తుది నిర్ణ యం అని క్రేటీఆర్ స్పష్టం చేశారు. గెలిచే అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని, ఎవరు ఎక్కడ్ గెలిచే అవకాశముంటే వారికి అక్కడి నుంచే అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణను కా పాడగల ఏకైక నాయకత్వం కేసీఆర్దని కేటీఆర్ నొక్కి చెప్పారు.

# గిరిజనులకు రిజర్వేషన్ పెంపు ఘనత కేసీఆర్‌దే

**రైతు భరోసా జాడలేదు .. కొత్త పెన్షన్ల ఊసు లేదు**

**తండాలను పంచాయతీలుగా చేశారు.**

**మెరుగైన విద్య కోసం గురుకులాల ఏర్పాటు**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల :** గిరిజనులకు 6 శాతం ఉన్న రిజర్వేషన్ ను 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రాజ నగర్ తాండలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, పాలన సౌకర్యం మెరుగుపరిచేందుకు తండాలను గ్రామ పంచాయతీలుగా గత కేసీఆర్ ప్రభుత్వం చేసిందని అందులో భాగం గానే రాయికల్ మండలంలో ఆరు తండాలు నూతన గ్రామపంచా యతీలుగా ఏర్పడ్డాయన్నా రు. రాజ్యాంగంలోని హక్కుల ఆధారంగా మా రాష్ట్రంలో ఉన్న జనాభా ప్రాతిపదికన ఎస్సీలు 15 శాతం ఎస్టీలు 10శాతం ఉన్నారని వారికి విద్యా ఉద్యోగంలో అవకాశాలు కల్పించాలన్నారు. బీసీలు 50 శాతం ఉంటే వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ అందాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా గతంలో కెసిఆర్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారని తెలిపారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పుఇంటిగ్రేటెడ్ స్కూల్ లని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అమల్లోకి నోచుకోలేదని గత ప్రభుత్వంలో కేసీఆర్ బీసీలకు, మైనార్టీలకు గిరిజనులకు దళితులకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించారని తెలిపారు. కొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనే గురుకుల పాఠశాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించక రూ.7500 కోట్లకు బకాయిలు చేరాయని గుర్తు చేశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెరుగైన పాలన అనేది తిరోగమన పాలనగా అనిపిస్తుందన్నారు. రెండు సంవత్సరాలు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇవ్వడంలో జీవసం ఆలోచన చేయడం లేదని, పంట చేతి కచ్చిన రైతులకు రైతు భరోసా కూడా అందలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు స్వామి రెడ్డి రాజేష్ రామ్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు రేవంత్ కృషి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్**

**జయంతి వేడుకల ప్రాంగణం పరిశీలన**

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో అంబే ద్కర్ ప్రబోధించిన విధంగా సామాజిక సామాజిక న్యాయం, సమానత్వం, సంక్షేమం అనే మూడు సూత్రాల ఆధారంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎసీ దివ్యాంగుల శాఖ మంత్రి అడూరి లక్ష్మణ్మార్ చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డాక్టరే బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం జరిగే ట్యాంక్ బండ్ ప్రాంగణాన్ని ఆదివారం అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. జయంతి ఏర్పాట్లకు సంబం ధించి తగు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అంబేద్కర్ జయంతిని చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుంచి అంబేద్కర్ వాదులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు యువత పెద్ద సంఖ్యలో జయంతి రోజు ఇక్కడికివచ్చి నివాళు లు అర్పించనున్నారని పేర్కొన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జీవిత విశేషాలు, భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, విద్యార్థులు, యువత కోసం 125 అడుగుల వద్ద సాంస్కృతిక, చైతన్య కార్యక్రమాలు, అన్ని జిల్లా ల్లో జయంతి నిర్వహించేలా తగిన చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మంత్రి వెంట ఎస్సీ కార్పొరేషన్ వైద్యన్ నాగరిగారి ప్రీతం, ఎస్సీ అభివృద్ధిశాఖ ఎండీ హనుమంత్ నాయక్, జెడి శ్రీనివాస్ రెడ్డి, జయంతి ఉత్సవాల కమిటీ కో-చైర్మన్లు బొమ్మాటి సుదర్శన్ బాబు, మహేందర్, అనిల్, అనిల్, రోజా, రోజారాణి, గంటా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

**అధికారులకు మంత్రి సీతక్క ఆదేశం**



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాల్లో తక్షణమే చలివేంద్రా లను ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శాఖ డైరెక్టర్ దివ్యా దేవరాజన్కు మార్గదర్శకాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనుల నిమిత్తం బయ టకు వచ్చే వారు, ప్రయాణికులు, కూలీలు రైతుల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో తాగునీటి వసతి కల్పించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా బస్ స్టాండ్లు, మార్కెట్ ప్రాంతా లు, ప్రధాన రహదారుల వెంబడి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ములుగు నియోజకవ ర్గంలో ఈ ప్రక్రియ పూర్తికాగా, అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, ఎండ వేడి వల్ల సామాన్యులు, బాటసా రులు ఇబ్బంది పడకుండా ప్రతి గ్రామంలో తాగునీటి సౌకర్యం ఉండాలని మంత్రి పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూ డా భాగస్వాములు కావాలని ఆమె కోరారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ దివ్యా దేవరాజన్ తెలిపారు. గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది కూడా మరింత విస్తృతంగా తాగునీటి సౌకర్యాలను కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు.

# నమ్మితే నట్టేట ముంచాడు

**యాక్సిస్ బ్యాంకులో భారీ మోసం**

**ఎన్నారై ఖాతా నుంచి రూ.7 కోట్లు స్వాహా**

**హైదరాబాద్ :** హైదరాబాద్లోని బేగం పేట యాక్సిస్ బ్యాంక్ శాఖలో జరిగిన ఒకభారీ మోసం వెలుగు చూసింది. నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని, ఒక ఎన్ఆర్ఐ ఖాతా నుంచి ఏకంగా రూ. 7 కోట్లు కాజేసిన బ్యాంక్ మేనేజర్ను పోలీసులు ఎట్టకేలకు కటకటాల వెనక్కి పంపారు. ఆస్ట్రేలియా లో నివసిస్తున్న ఒక ప్రవాస భారతీయుడికి బేగంపేట యాక్సిస్ బ్యాంక్ శాఖలో ఖాతా ఉంది. ఈ ఖాతాను పర్యవేక్షిస్తున్న బ్యాంక్ మేనేజర్ వెంకట రమణ కన్ను బాధితుడి ఖాతాలోని భారీ నిల్వలపై పడింది. పథకం ప్రకారం బాధితుడి సంతకాన్ని ఫోర్జరీ చేస్తూ, చెక్కుల సాయంతో విడతల వారీగా డబ్బులు డ్రా చేయడం మొదలుపెట్టాడు. ఎవరికీ అనుమానం రాకుండా 41 విడతల్లో మొత్తం 7 కోట్ల రూపాయలను కాజేసినట్లు పోలీసుల విచారణలో బయట పడింది. ఈ వ్యవహారంలో మేనేజర్తో పాటు బ్యాంక్ లో పనిచేస్తున్న మరికొందరు కింది స్థాయి సిబ్బంది ప్రమేయం కూడా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. తన ఖాతాలో డబ్బులు మాయమైనట్లు గుర్తించిన బాధితుడు 2024లోనే పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినా, నిందితుడు వెంకటరమణ సహకరించ కుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చేపట్టిన పంజాగుట్ట పోలీసులు, ఎట్టకేలకు అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ కేసులో నిందితుడికి సహకరించినట్లు భావిస్తున్న మరో ఇద్దరు బ్యాంక్ ఉద్యోగులు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 13 ఏప్రిల్ 2026


# మహిళా రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతివ్వండి

**పార్లమెంటులో రాజ్యాంగ సవరణకు మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి**

**ఈ బిల్లు ఆమోదానికి మీ మద్దతు అత్యంత కీలకం**

**అందరం ఏకతాటిపై నిలిచి మహిళల పట్ల మన బాధ్యతను చాటుకుందాం**

**పార్లమెంటు ఉభయ సభల్లోని అన్ని పార్టీల నాయకులకు ప్రధాని మోడీ లేఖ**



**న్యూఢిల్లీ :** చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం (మహిళా రిజర్వేషన్ బిల్లు) అమలు దిశగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. 2029 సార్వత్రిక ఎన్నికలలోపే ఈ బిల్లును అమలుచేసేలా, దీనికి ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని కోరుతూ లోకసభ, రాజ్యసభలోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన ఆదివారం లేఖ రాశారు. ఈ నెల 16 నుంచి ఆరంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే ఈ బిల్లుపై చారిత్రక చర్చ జరగనున్నదని, దీనిని ఆమోదించేందుకు అందరూ సహకరించాలని ప్రధాని మోడీ విజ్ఞప్తి చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుచేసే సమయం ఆసన్న మైందని, ఈ బిల్లు ఆమోదం పొందితే ప్రజాస్వామ్య విలువల మరింత బలోపేతానికి ఇదొక గొప్ప అవకాశమని లేఖలో పేర్కొన్నారు. 2029 లోక్సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ కోటా అమల్లోకి వస్తుందని వెల్లడించారు. అందరినీ కలుపుకొని ముందుకు సాగేందు కు సమష్టి నిబద్ధతను చాటుకోవాల్సిన అవసరముందని మోడీ పేర్కొన్నారు. జాతి నిర్మాణంలో మహిళల పాత్రను ప్రశంసిస్తూ, వారు నిర్ణయాధికారంలో చురుకైన పాత్ర పోషించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని వ్యాఖ్యానించారు. 2023లో పార్టీలకు అతీ తంగా ఎంపీలందరూ ఈ బిల్లుకు మద్దతు పలికిన క్షణాలను ప్రధాని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రతిపాదన ప్రకారం మహిళా రిజర్వేషన్ల అమలును 2027 జనాభా లెక్కలతో ముడిపెట్టకుండా, 2011 జనాభా లెక్కల ఆధారంగానే చేపట్టాలని కేంద్రం భావిస్తోందని, దీనివల్ల 2029 లోక్సభ, అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళా కోటాను అమలు చేయడం సాధ్యమవుతుందన్నారు. ఈ బిల్లు అమలు మన ప్రజాస్వామ్యవ్యవస్థ లకు కొత్త శక్తినిస్తుందని లేఖలో వివరించారు. ఇది ఏ ఒక్క పార్టీకో, వ్యక్తికో సంబంధించిన అంశం కాదని, మహిళలు, భావి తరాల పట్ల మనందరి బాధ్యత అని ప్రధాని అన్నారు. ఈ చారిత్రక ఘట్టంలో పాలుపంచుకునే అవకాశం వదులుకోవద్దని, ఈ సవరణకు మద్దతు ఇవ్వడం ద్వారా మన ప్రజాస్వామ్య సంప్రదాయాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్లో రాజ్యాంగ సవరణకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం, కనుక ప్రతిపక్షాల మద్దతు ఈ బిల్లు ఆమోదానికి అత్యంత కీలకమన్నారు. మన దేశ మహిళలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి అంతా ఏకతాటిపై నిలువాల్సిన సందర్భం చిరస్మరణీయమన్నారు. అయితే, రిజర్వేషన్ల అమలు విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో నిపుణులు, రాజకీయ పార్టీలతో విస్తృత చర్చల తరువాతే కేంద్రం ఒక నిర్ణయానికి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టంతో ముడిపడిన సవరణ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి లోక్సభ, రాజ్యసభ సభ్యులంతా ఏకం కావాలని ప్రధాని నరేంద్ర మోడీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**ఎంపీలకు బీజేపీ విప్ జారీ..**

మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఈనెల 16 నుంచి 18 వరకు జరగ నున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలకు బీజేపీ మూడు లైన్ల విప్పు జారీ చేసింది. మూడు రోజులపాటు జరగనున్న స్పెషల్ సెషన్స్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర మంత్రులు, ఎంపీలు ఈ మూడు రోజుల తప్పనిసరిగా సభకు హాజరు కావాలని, ఎటువంటి సెలవులు తీసుకోవద్దని విప్ జారీ చేసింది. ఈ పార్లమెంట్ సెషన్లో 2023 నారీ శక్తి వందన్ చట్టం, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన చట్టం చేయనున్నారు.

# ఎందుకింత తొందర?

**అఖిలపక్షం పెట్టండి మహిళా బిల్లుకు, నియోజకవర్గాల పునర్విభజనకు ముడిపెట్టడం తగదు ప్రధానికి ఖర్గే లేఖ**

**న్యూఢిల్లీ :** రాజకీయ లబ్ధి కోసమే నియోజకవర్గాల పెంపును చేపడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షు డు ఖర్గే అన్నారు. ఈ మేరకు ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాశారు. పార్లమెంట్ నిర్వహించేసమయంపై ఆం దోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. రాజకీయ లబ్దికోసం తొందర పడుతున్నారని అన్నారు. మహిళా రిజర్వే షను నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడాన్ని ఖర్గే ప్రశ్నించారు. ఈ చారిత్రాత్మక బిల్లును సెప్టెంబర్ 2023లో ఏకగ్రీవంగా ఆమోదించిందని బర్గే ప్రస్తావించారు. అయితే, ఆ సమయం లోనే కాంగ్రెస్ పార్టీ ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఈ చట్టం ఆమోదం పొంది దాదాపు 30 నెలల సమయం గడిచి పోయిందన్నారు. ఏప్రిల్ 16 నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక పార్లమెంటు సమావేశానికి వివరాలు వెల్లడించకుండా మద్ద తు కోరడంలోని ఔచిత్యాన్ని ఆయన ప్రశ్నించారు. ముందు, ప్రతిపక్ష పార్టీలతో సంప్రదించడంలో ప్రభుత్వం విఫలమైం దని విమర్శించారు. రాష్ట్రాలలో ఎన్నికల కొనసాగుతున్న వేళ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు ఏర్పాటు చేయడం ఎందుకని అయన ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ జరగ కుండా ఎలా? ముందుకు వెళ్తారన్నారు. ఏప్రిల్ 28న ఎన్ని కలు ముగిసిన తరువాతే అఖిలపక్ష సమావేశం నిర్వహించా లని ఖర్గే ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# రాజ్యాంగం అంతానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్

**రాజ్యాంగం లేనిదే భారత్ లేదు: రాహుల్ గాంధీ**

**న్యూఢిల్లీ:** రాజ్యాంగాన్ని అంతం చేయడమే లక్ష్యంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్నాయని కాంగ్రెస్ నేత, లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపిం చారు. ఆదివారమిక్కడ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన రన్ ఫర్ అంబేద్కర్ రన్ ఫర్ రాజ్యాంగం మారథాను ఆయన ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ ఎస్ఎస్, బీజేపీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. రాజ్యాంగం లేకుండా భారతదేశం అనేది ఉండదని రాహుల్ గాంధీ అన్నారు. అంబేద్కర్ జీ ప్రధాన సందేశం రాజ్యాంగం గురించేనని వివరించారు. ఈ రోజు ఆర్ఎస్ఎస్–బీజేపీ ఆలోచనా విధా నం ఉన్నవారు రాజ్యాంగాన్ని అంతం చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపిం చారు. ఏమి అన్నా వారి ప్రధాన లక్ష్యం రాజ్యాంగాన్ని తుడిచివేయడమేనని రాహు ల్ గాంధీ చెప్పారు. ఎందుకంటే వారికి భారతదేశంలో అందరూ సమానంగా ఉండ టం ఇష్టం లేదని ఆయన అన్నారు. వారు ఏమి చేసినా అంబేద్కర్ జీ విగ్రహం ముం దు నమస్కారం చేస్తారు కానీ వారి లక్ష్యం రాజ్యాంగాన్ని అంతం చేయడమేనని రాహుల్ గాంధీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యం రాజ్యాంగాన్ని రక్షించడం, దానిని బలోపేతం చేయడమని ఆయన వివరించారు. రాజ్యాంగ ఆదర్శాలు దేశంలోని ప్రతి మూలకు చేరాలని ఆయన కోరారు

# శాంతి చర్చలు విఫలం

**అమెరికా, ఇరాన్ పరస్పర నిందారోపణలు**

**ఇరాన్‌కు బంపర్ ఆఫర్ ఇచ్చాం- అణు కార్యక్రమం ఆపాలన్నాం వాళ్లు నో చెప్పారు..**

**మా షరతులను కాదన్నారు.**

**ట్రంప్ 12 సార్లు మాట్లాడాను**

**అయినా చర్చలు విఫలమయ్యాయి**

**ప్రస్తుతం బంతి ఇరాన్ కోర్టులో ఉంది**

**మేం ఇచ్చిన ఆఫర్ పై ఏం చేస్తుందో చూడాలి: జేడీ వాన్స్**

**అమెరికా డిమాండ్లు అన్యాయం**

**అవి మార్చుకోవాలి ఒకే సెషన్లో ఒప్పందం కుదరదు . ఇరాన్ ప్రకటన**



**ఇస్లామాబాద్:** అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమ య్యాయి. పాకిస్తాన్ రాజధా ని ఇస్లామా బాద్ లో ఈ చర్చలు జరిగాయి. అమెరికా తరపున ఉ పాధ్యక్షుడు జెడీ వాన్స్ నాయకత్వం వహించారు. ఇరాన్ తరపున ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ చర్చలు ఏకంగా ఇరవై ఒక్క గంటల పాటు కొనసా గాయి. అయినప్పటికీ ఎలాంటి ఒప్పందం క దరలేదు. ఇరు పక్షాల మధ్య యుద్ధం ఆరు వారాలుగా కొనసాగుతోంది. దీని వల్ల వేలాది మంది మరణించారు. ప్రపంచ మార్కెట్లు క కూడా దెబ్బతిన్నాయి. ఇప్పుడు ఏడవ వారంలోకి ప్రవేశించింది. రెండు వారాల కాల్పుల విరమణ కూడా ఇప్పుడు ప్రమాదంలో పడింది. అమెరికా వైపు నుంచి చెప్పాలంటే ఇరాన్ తమ షరతులు అంగీకరించలేదు. ముఖ్యంగా అణు ఆయుధాలు తయారు చేయకూడదని ఇరాన్ దీర్ఘకాలిక హామీ ఇవ్వాలని అమెరికా డిమాండ్ చేసింది. ఇరాన్ దీన్ని తిరస్కరించింది. అమెరికా ఉ పాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ ఇరాన్ తమ షరతులు అంగీకరించలేదని చెప్పారు. ఇరాన్ వైపు నుంచి చెప్పాలంటే అమెరికా అత్యధిక డిమాండ్లు చేసింది. ఇవి అన్యాయమైనవి, అతిగా ఉన్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. హార్ముజ్ జలసంధి భద్రత, అణు కార్యక్రమం, ఆంక్షలు తొలగించడం వంటి అంశాలపై తీవ్రమైన అసమ్మ తులు ఉన్నాయి. ఈ చర్చలు చాలాకాలం తర్వాత మొదటిసారి నేరుగా జరిగిన చర్చలు. పాకిస్తాన్ మధ్యవర్తి త్వం వహించింది. పాకిస్తాన్ ప్రధాని, సైన్యాధికారి ఈ చర్చలకు సహాయం చేశారు. అయినా ఫ లితం లేకపోయిం ది.ఇప్పుడు ఏమవుతుందనేది స్పష్టంగా తెలియడం లేదు. కాల్పుల విరమణ పలుచబడే అవకాశం ఉంది. ప్రపంచ శక్తులు మధ్య ఉ ద్రిక్తతలు పెరగవచ్చు. హార్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణా ప్రభావితం కావచ్చు. ఇరాన్ అణు కార్యక్రమం మరింత ఉద్రిక్తతకు దారితీయవచ్చు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఇరాన్పై గెలిచామని చెప్పారు. కానీ చర్చల వైఫల్యం తర్వాత పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఇరాన్ చైనా నుంచి ఆయుధాలు తీసుకోవడం గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి. ఇది మరింత సమస్యలు సృష్టించవచ్చు.మొత్తంమీద ఈ చర్చలు విఫలమవడం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచుతుంది. శాంతి ఏర్పాటు కోసం మళ్లీ ప్రయత్నాలు జరగాల్సి ఉ ంటుంది. ప్రస్తుతం పరిస్థితి. అనిశ్చితంగా ఉంది.

# హార్ముజ్ సంగతి తేలుస్తా

**ఇరాన్‌కు ఆయుధాలివ్వొద్దు ఇబ్బందులు తప్పవ్ చైనా రహస్య సహకారం మానెయ్యాలి: ట్రంప్ హెచ్చరిక**



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద ఎస్కలె "షన్కు దారి తీస్తూ హార్ముజ్ జలసంధిని బ్లాకేడ్ చేస్తామని ప్రకటిం చారు. ఇరాన్తో జరిగిన శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ వైఫల్యం తర్వాత ట్రంప్ తన సోషల్ మీడియా వేదికపై ప్రకటన చేశారు. "ప్రపంచంలోనే అత్యుత్తమమైన అమెరికా నౌకాదళం వెంటనే హార్ముజ్ జలసంధిలోకి ప్రవేశించే లేదా బయట కు వెళ్లే అన్ని నౌకలను బ్లాకేడ్ చేయడం ప్రారంభిస్తుంది" అని ఆయన రాశారు. ఇరాన్కు టోల్ చెల్లించిన నౌకలను అంతర్జా తీయ జలాల్లో అడ్డుకొని నిరోధించాలని నౌకాదళానికి ఆదేశా లు ఇచ్చామని కూడా స్పష్టం చేశారు. ఇరాన్ వేసిన సీమైన న్ను నాశనం చేయడం ప్రారంభిస్తామని ట్రంప్ తెలిపారు.

**ఇరాను సహకరిస్తే చైనాకు సమస్యలు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు హెచ్చరిక జారీ చేశారు. ఇరాన్కు గగనతల రక్షణ వ్యవస్థలు అందించినట్లు యితే చైనా పెద్ద సమస్యలు ఎదుర్కొంటుందని ఆయన హెచ్చరించారు. వైట్ హౌస్ నుంచి మియామికి వెళ్తూ' విలేకరుల ఎదుట ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా గూఢచార సమాచారం ప్రకారం చైనా ఇరాన్కు కొత్త గగన తల రక్షణ వ్యవస్థలు పంపించడానికి సిద్ధమవుతోందని తెలిసింది. ఇది వచ్చే కొన్ని వారాల్లో జరగవచ్చని నివేదికలు వెల్లడించాయి.ఈ వ్యవస్థల్లో భుజంపై పట్టుకొని కాల్చే రకాల యాంటీ ఎయిర్ మిస్సైల్స్ కూడా ఉండవచ్చని సమాచారం. ఇవి తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలకు ప్రమాదకరం. చైనా ఈ సరఫరా మూడవ దేశాల ద్వారా చేయడానికి ప్రయత్నిం చవచ్చని అంచనాలు ఉన్నాయి. ట్రంప్ మాట్లాడుతూ "చైనా అలా చేస్తే చైనా పెద్ద సమస్యలు ఎదుర్కొంటుంది" అని స్పష్టం చేశారు. ఇథాన్ శాంతి చర్చలు జరుగుతున్నా లేకపోయినా తనకు పట్టింపు లేదని కూడా ఆయన అన్నారు.

# హార్ముజ్ మాదే

**ఈ సుడిగుండం జోలికొస్తే ఊరుకోం**

**మా డ్రోన్ల నిరంతర నిఘా**

**ఎవరికైనా ప్రాణాంతకమే**

**ఇరాన్ తీవ్ర హెచ్చరిక**

**టెహ్రాన్:** హార్ముజ్ జలసంధి శత్రువులకు సుడిగుండంలా పనిచేస్తుందని ఇరాన్ హెచ్చరించింది. జలసంధి మీద పూర్తి నియంత్రణ సాధించినట్లు ప్రకటించింది. ఇరాన్ సైనిక దళాలు, ముఖ్యంగా ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నావికా దళం ఈ విషయాన్ని ఆదివారం ధృవీకరించింది. ఈ జలసంధి ద్వారా వెళ్లే అన్ని నౌకల రాకపోకలను తన దళాలు పూర్తిగా నియంత్రిస్తున్నాయని తెలిపింది. జలసంధిలో నౌకలు వెళ్లాలంటే తమ అనుమతి తప్పనిసరి ఇరాన్ సైన్యం అధికార ప్రతినిధులు చెప్పారు. అమెరికా సైనిక దళాలు ఈ జలసంధిలోకి ప్రవేశించాయని వచ్చిన వార్తలను ఖండించించారు. అమెరికా సెంట్రల్ కమాండ్ చేసిన ప్రకటనలను తిరస్కరించారు. హార్ముజ్ జలసంధి రాకపోకలు తమ సైనిక దళాల పూర్తి నియంత్రణలో ఉన్నాయని పునరు ద్ఘాటించారు. జలసంధిలోకి ప్రవేశించడా నికి ఏ విదేశీ యుద్ధ నౌకలు ప్రయత్నించినా కఠినమైన ప్రతిస్పందన ఎదుర్కొంటాయని హెచ్చరించిం ది. ఇరాన్ డ్రోన్లు జలసంధిని నిరంతరం పర్యవేక్షిస్తున్నా యని, ఏ తప్పు చేసినా శత్రువులు మరణాంతకమైన పరిస్థితుల్లో చిక్కుకుంటారని వార్నింగ్ ఇచ్చారు.

# ఇరాన్‌కు బంఫర్ ఆఫర్ ఇచ్చాం

**చర్చల విఫలంపై జేడీ వాన్స్ ప్రకటన**

**ఇస్లామాబాద్:** చర్చలు విఫలమైనప్పటికీ ఇరాన్కు ఒక బంపర్ ఆఫర్ ఇస్తూ స్వదేశానికి తిరిగి వెళుతున్నామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. మేరకు ఆదివారం ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో మంచి వార్త ఏమిటంటే మేము ఇరాన్ అధికారులతో అనేక ముఖ్యమైన చర్చలు జరిపాము. చెడు వార్త ఏమిటంటే మేము ఎలాంటి ఒప్పం దానికి రాలేదు. ఇది ఇరాన్కు చాలా చెడ్డ వార్త అని నేను భావిస్తున్నాను. అమెరికాకు అంత చెడ్డ వార్త కాదు. మా షరతులను అంగీకరిం చడానికి ఇరాన్ అధికారులు ఇష్టపడలేదు. ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేయకూడదని, వాటిని త్వరగా తయారు చేసే సామగ్రి కూడా సమకూర్చు కోకూడదని దీర్ఘకాలిక హామీ ఇవ్వాలని మేము స్పష్టంగా చెప్పాము అని ఆయన తెలిపారు. ఇది మా అధ్యక్షుడి ముఖ్య లక్ష్యం. దీన్ని సాధించడానికే మేము చర్చలు జరిపాము. కానీ ఇరాన్ వైపు నుంచి అలాంటి స్పష్టమైన నిబద్ధతను మేము చూడలేదు. ఇప్పుడు కాదు, రెండు సంవత్సరాల తర్వాత కాదు, దీర్ఘకాలంలో కూడా అణు ఆయుధాలు తయారు చేయకూడదని వారు హామీ ఇవ్వాలి. ఇంకా మేము అలాంటి హామీ చూడలేదు అని వాన్స్ తెలిపారు.

**ట్రంప్ డజను సార్లు మాట్లాడాను**

అధ్యక్షుడితో మేము నిరంతరం మాట్లాడుతూ ఉన్నాము. ఈ ఇరవై ఒక్క గంటల్లో అరడజను సార్లు లేదా ఒక డజను సార్లు మాట్లాడి ఉండవచ్చు. మేము సైనిక అధికారులు, యుద్ధ మంత్రి, విదేశాంగ మంత్రి, జాతీయ భద్రతా బృందం, ఆర్థిక మంత్రి వంటి వారితో కూడా అనేక సార్లు మాట్లాడాము. మేము నిరంతరం మా బృందంతో సంప్రదింపులు జరిపాము. ఎందుకంటే మేము మంచి విశ్వాసంతో చర్చలు జరిపాము అని అమెరికా ఉ పాధ్యక్షుడు అన్నారు..

**ఇరాను మంచి ఆఫర్**


మేము ఇక్కడి నుంచి వెళ్తున్నాము. మేము ఒక సరళమైన ప్రతిపాదనతో వెళ్తున్నాము. ఇది మా అంతివ-ఎమైన, ఉత్తమమైన ఆఫర్. ఇరాన్ దీన్ని అంగీక రిస్తుందా లేదా అనేది చూద్దా ము. మంచి విశ్వాసంతో చర్చలు జరపాలని, ఉత్తమ ప్రయత్నం చేయాలని అధ్యక్షుడు (ట్రంప్) మాకు చెప్పారు. మేము అలాగే చేశాము. కానీ దురదృష్టవశాత్తు మేము ఎలాంటి పురోగతి సాధించలేకపో యాము. ఈ చర్చలు విఫలమైనప్పటికీ మేము మా అంతిమమైన ఉత్తమ ఆఫర్ తో వెళ్తున్నాము. ఇరాన్ దీన్ని అంగీకరించా లని మేము ఆశిస్తున్నాము. ఇప్పటికి ఒప్పందం కుదరలేదు. ఇది ఇరాన్కు మరింత చెడ్డ పరిణామం, అమెరికా ఇంకా బలంగా ఉంది అని జేడీ వాన్స్ తెలిపారు.

## అమెరికా డిమాండ్లు అన్యాయం

**అవి మార్చుకోవాలి . ఒకే సెషన్లో ఒప్పందం కుదరదు**

**ఇరాన్ ప్రకటన**

టెహ్రాన్: అమెరికా చేసిన అన్యాయమై న. అత్యధిక డిమాండ్ల కారణంగానే శాంతి చర్చలు విఫలమయ్యాయని ఇరాన్ అధికారులు చెప్పారు. ఇరాన్ టెలివిజన్, విదేశాంగ మంత్రిత్వ శాఖ వ్యాఖ్యల ప్రకారం దేశ ప్రయోజనా లను రక్షించడానికి ఇరాన్ బృందం నిరంతరం, తీవ్రంగా చర్చలు జరిపిం ది. ఇరాన్ వైపు నుంచి అనేక సుహృ ద్భావ ప్రతిపాదనలు వచ్చినప్పటికీ అమెరికా వైపు నుంచి వచ్చిన అన్యాయమైన డిమాండ్లు చర్చల పురోగతిని అడ్డుకున్నాయి. దీంతో చర్చలు మ-ుగిశాయి. ఈ చర్చలు తీవ్రమైనవని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వివరించారు. ఒక్క సెషన్లోనే ఒప్పందం ా సదరాలని ఎవరూ ఆశించలేదని తెలిపారు. అమెరికా అత్యధిక డిమాండ్లు, అన్యాయమైన అభ్యర్థనలు చేయకుండా ఉంటే మాత్రమే చర్చలతో ముందుకు



సాగవచ్చని అన్నారు. ఇరాన్ చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను గౌరవించాలని కూడా అన్నారు. చర్చల్లో ప్రధాన వివాదాస్పద అంశాలుగా హార్ముజ్ జలసంధి భద్రత, అణు కార్యక్రమం, ఆంక్షలు తొలగించడం, యుద్ధ నష్టపరిహారం, యుద్ధాన్ని పూర్తిగా ముగించడం వంటివి ఉన్నాయి. అణు కార్యక్రమాన్ని పూర్తిగా ఆపాలని, యురేనియం నిల్వలను తొలగించాలని, హార్ముజ్ జలసంధి భద్రతను తమ షరతుల ప్రకారం నిర్వహించాలని అమెరికా డిమాండ్ చేసిందని ఇరాన్ వర్గాలు తెలిపాయి. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ విదేశాంగమంత్రి నాయకత్వం లోని బృందం తమ దేశ హక్కులను రక్షించడానికి ముందుకు చూసే ప్రతిపాదనలు చేసినప్పటికీ అమెరికా విశ్వాసం సంపాదించ లేకపోయిందని తెలిపారు. ఈ వైఫల్యాన్ని ఇరాన్ అధికారులు తేలికగా తీసుకున్నారు. ఒక సెషన్లో ఒప్పందం ఏర్పడదని ముందే తెలుసని, పాకిస్తాన్, ఇతర ప్రాంతీయ స్నేహితులతో సంప్రదింపులు కొనసాగుతాయని చెప్పారు. అయినప్పటికీ అమెరికా తన డిమాండ్లను మార్చుకోవాలని హెచ్చరించారు.

# ముంబైపై బెంగుళూరు అద్భుత విజయం





## సాల్ట్, కోహ్లీ, పటిదార్ వీర విహారం

ముంబై: డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అదరగొట్టింది. ఆదివారం వాంఖడే వేదికగా జరిగిన హైస్కోరింగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 18 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై అద్భుత విజయం సాధించింది. ప్రముఖ సింగర్ ఆశా భోంస్లేకు ఘన నివాళులు అర్పించిన ఇరు జట్ల ప్లేయర్లు నల్లరిబ్బన్లు ధరించి మ్యాచ్ బరిలో దిగారు. టాస్ గెలిచిన ముంబై..ఆర్‌సీబీని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది.

వరుస మ్యాచ్‌ల్లో విఫలమవుతున్న ఫిల్ సాల్ట్(36 బంతుల్లో 78, 6ఫోర్లు, 6సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగగా, విరాట్ కోహ్లీ(38 బంతుల్లో 50, 5ఫోర్లు, సిక్స్), రజత్ పటిదార్(20 బంతుల్లో 53, 4ఫోర్లు, 5సిక్స్‌లు) అర్ధసెంచరీలతో ఆర్‌సీబీ 20 ఓవర్లలో 240/4 స్కోరు చేసింది. ముంబైపై ముంబైలో ఆర్‌సీబీకి ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. లక్ష్యఛేదనలో ముంబై 20 ఓవర్లలో 222/5 స్కోరు చేసింది. రూథర్‌ఫర్డ్(31 బంతుల్లో 71 నాటౌట్, ఫోర్, 9సిక్స్‌లు)ఒంటరిపోరాటం చేశాడు.

### సాల్ట్ విజృంభణ..

బౌల్ట్ బౌలింగ్‌లో డీప్ స్వేర్ లెగ్‌లో కోహ్లీ కండ్లు చెదిరే రీతిలో సిక్స్‌తో ఖాతా తెరువగా, తానేం తక్కువ కాదన్నట్లు సాల్ట్ కూడా జత కలువడంతో పరుగుల వరద మొదలైంది. ముఖ్యంగా సాంట్నర్ వేసిన ఐదో ఓవర్‌లో సాల్ట్ హ్యాట్రిక్ సిక్స్‌లకు తోడు ఫోర్‌తో 22 పరుగులు పిండుకున్నాడు. ఇక లాభం లేదనుకుని బుమ్రాను దించగా ఆరు పరుగులు వచ్చినా పవర్‌ప్లే ముగిసే సరికి వికెట్ కోల్పోకుండా 71 పరుగులు చేసింది.

బౌలింగ్ మార్పుగా వచ్చిన మయాంక్‌ను హ్యాట్రిక్ ఫోర్లకు తోడు సిక్స్‌తో సాల్ట్ మరోమారు చెలరేగి 25 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని శార్దుల్ విడదీయడంతో తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. సాల్ట్ ఔటైనా..కోహ్లీ, పటిదార్ అదే దూకుడు కొనసాగించారు. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లు బౌండరీలు బాదడంతో వాంఖడే స్టేడియం హోరెత్తిపోయింది.

### రూథర్‌ఫర్డ్ పోరాడినా:

భారీ లక్ష్యఛేదనలో ముంబైకి రోహిత్‌శర్మ(19) రిటైర్డ్‌హార్ట్ రూపంలోఎదురుదెబ్బ తగిలింది. మిడిలార్డర్‌లో సూర్యకుమార్(33), హార్దిక్(40) ఆకట్టుకున్నా.. లాభం లేకపోయింది. ఆఖర్లో రూథర్‌ఫర్డ్..ఆర్‌సీబీ బౌలర్లను లక్ష్యంగా చేసుకుంటూ ఏకంగా తొమ్మిది సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. సహచరుల సహకారం లేకపోయినా రూథర్‌ఫర్డ్ పోరాటం ఆకట్టుకుంది.

### సంక్షిప్త స్కోర్లు

బెంగళూరు: 20 ఓవర్లలో 240/ 4(సాల్ట్ 78, పటిదార్ 53, శార్దుల్ 1/32, హార్దిక్ 1/39),

ముంబై: 20 ఓవర్లలో 222/5(రూథర్‌ఫర్డ్ 71 నాటౌట్, హార్దిక్ 40, సుయాశ్ 2/47, రసిక్ 1/23).



# ఈ సెంచరీ నాకు చాలా స్పెషల్ : సంజూ శాంసన్

చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత శతకంతో ఫామ్‌లోకి వచ్చాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో అజేయ సెంచరీ (115 నాటౌట్)తో మెరిశాడు. తద్వారా జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సెంచరీ తన కెరీర్‌లో చాలా ప్రత్యేకమైనదని, ముఖ్యంగా తనపై ఫ్రాంచైజీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనే కసితోనే ఆడానని శాంసన్ పేర్కొన్నాడు. ఈ సీజన్‌కు ముందు ఐపీఎల్ చరిత్రలోనే అతిపెద్ద ట్రేడ్‌లో భాగంగా రవీంద్ర జడేజా, శామ్ కరన్‌లను వదులుకుని సీఎస్కే తనను జట్టులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తనపై ఉన్న బాధ్యత గురించి శాంసన్ మాట్లాడాడు. “ఫ్రాంచైజీ నాపై నమ్మకం ఉంచింది. వారి కోసం ఒక్క మ్యాచ్ అయినా గెలిపించి తీరాలని గట్టిగా అనుకున్నాను. ఆ భావన నాలో బలంగా ఉంది. సొంత మైదానంలో, అభిమానుల ముందు సెంచరీ చేయడం ఎంతో ఆనందాన్నిచ్చింది” అని సంజూ తెలిపాడు. ప్రపంచకప్‌లో విజయం సాధించడం వల్ల మానసికంగా ఎంతో ప్రశాంతంగా బరిలోకి దిగానని శాంసన్ పేర్కొన్నాడు. ఈ సీజన్‌లో తొలి మూడు మ్యాచ్‌ల్లో కేవలం 22 పరుగులే చేసి విఫలమవడంపై స్పందిస్తూ.. “వరుస వైఫల్యాల తర్వాత సందేహాలు రావడం సహజం. కానీ, నా కెరీర్‌లో ఎన్నోసార్లు ఇలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నాను. వాటి నుంచి ఎలా పుంజుకోవాలో నాకు బాగా తెలుసు. అందుకే క్రీజులో నిలదొక్కుకోవడానికి సమయం తీసుకుని, పవర్‌ప్లే తర్వాత వేగంగా ఆడాను” అని చెప్పాడు. మూడు ఫ్రాంచైజీలు.. మూడు సెంచరీలు.. సంజూ శాంసన్ అరుదైన ఘనత ఈ సెంచరీతో సంజూ శాంసన్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో మూడు వేర్వేరు ఫ్రాంచైజీల తరఫున సెంచరీలు చేసిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. గతంలో రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున కూడా శతకాలు నమోదు చేశాడు. అంతేగాక ఒక ఐపీఎల్ సీజన్‌లో తొలి సెంచరీని నాలుగు సార్లు (2017, 2018, 2021, 2026) నమోదు చేసిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు. ఈ రికార్డు వెనుక ఉన్న రహస్యం గురించి అడగ్గా.. “దానికో సీక్రెట్ ఉంది, కానీ దాన్ని బయటపెట్టను” అని నవ్వేశాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై, సంజూ అద్భుత ఇన్నింగ్స్ కారణంగా 20 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఢిల్లీ జట్టు 189 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది.

# గుజరాత్ టైటాన్స్ ఈజీ విన్

పీఎల్ 2026లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. జోస్ బట్లర్ (60), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (56) అర్ధసెంచరీలతో చెలరేగడంతో, 165 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ సునాయాసంగా ఛేదించింది. లక్నోలోని ఏకనా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో లక్ష్య ఛేదనకు దిగిన గుజరాత్‌కు ఆదిలోనే సాయి సుదర్శన్ (15) వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జోస్ బట్లర్, గిల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. బట్లర్ కేవలం 37 బంతుల్లో 11 ఫోర్లతో 60 పరుగులు చేసి లక్నో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మరోవైపు గిల్ 40 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 56 పరుగులు చేసి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 84 పరుగులు జోడించి జట్టు విజయాన్ని ఖరారు చేశారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (21లి), రాహుల్ తెవాటియా (10లి) లాంఛనాన్ని పూర్తి చేయడంతో, గుజరాత్ 18.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. గుజరాత్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు లక్నో బ్యాటర్లు తడబడ్డారు. ఐడెన్ మార్క్‌రమ్ (30) టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగతా బ్యాటర్లు ఎవరూ పెద్ద స్కోరు చేయలేకపోయారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లతో లక్నో పతనాన్ని శాసించాడు.



### ఐపీఎల్‌లో శుభ్‌మన్ గిల్ అరుదైన ఘనత

గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించాడు. ఈ టోర్నీలో 4,000 పరుగులు పూర్తి చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా ఘనత సాధించాడు. ఆదివారం లక్నోలోని ఏకనా క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో ఈ మైలురాయిని అందుకున్నాడు. గిల్ వయసు 26 ఏళ్లు. ఈ మ్యాచ్‌లో 25 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద గిల్ ఈ ఫీట్‌ను చేరుకున్నాడు. తన 118వ ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించి, ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 4,000 పరుగులు చేసిన రెండో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో కేఎల్ రాహుల్ (105 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా చూస్తే క్రిస్ గేల్ (112), డేవిడ్ వార్నర్ (114), జోస్ బట్లర్ (116) మాత్రమే గిల్ కంటే వేగంగా ఈ మార్కును దాటారు. 2018లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఐపీఎల్ ప్రయాణాన్ని ప్రారంభించిన గిల్, ఆ జట్టుకు నాలుగు సీజన్లు ప్రాతినిధ్యం వహించాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌కు మారడం అతని కెరీర్‌కు కీలక మలుపుగా మారింది. అప్పటి నుంచి గుజరాత్ తరఫున 63 మ్యాచ్‌లలో 2,580 పరుగులకు పైగా సాధించాడు. 2022 సీజన్ నుంచి ఇప్పటివరకు ఐపీఎల్‌లో గిల్ కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్ మరెవరూ లేకపోవడం గమనార్హం. ఇప్పటివరకు తన ఐపీఎల్ కెరీర్‌లో గిల్ 27 అర్ధ సెంచరీలు, 4 సెంచరీలు నమోదు చేయగా, వాటిలో 17 అర్ధ సెంచరీలు, నాలుగు సెంచరీలు గుజరాత్ టైటాన్స్ తరఫునే చేయడం విశేషం. ఇదే సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ తరఫున 2,500 పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా కూడా గిల్ నిలిచాడు.

# చేతికి నల్ల రిబ్బన్లతో బరిలో దిగిన ఐపీఎల్ జట్లు

గానకోకిల, లెజెండరీ సింగర్ ఆశా భోంస్లే (92) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. బహుళ అవయవ వైఫల్యం (మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్) కారణంగా ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆమె మృతికి నివాళిగా, వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో ఇరుజట్ల ఆటగాళ్లు నల్ల బ్యాండ్లు ధరించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు క్రీడాకారులు మైదానంలో ఒక నిమిషం మౌనం పాటించి ఆశా భోంస్లే ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె గౌరవార్థం నల్ల బ్యాండ్లతో బరిలోకి దిగుతున్నట్లు ముంబై ఇండియన్స్ జట్టు తమ సోషల్ మీడియా ఖాతాలో అధికారికంగా ప్రకటించింది. భారతీయ సంగీతానికి, సినీ పరిశ్రమకు ఇది తీరని లోటని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కామెంటరీలో పేర్కొన్నారు. ఏడు దశాబ్దాలకు పైగా సాగిన తన కెరీర్‌లో ఆశా భోంస్లే వివిధ భారతీయ భాషల్లో 12,000కు పైగా




పాటలు పాడి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. భారత ప్రభుత్వం ఆమెను పద్మవిభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులతో సత్కరించింది. ఆమె మృతిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు. ఆశా భోంస్లే అంత్యక్రియలు సోమవారం ముంబైలో ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

# దివికేగిన లెజెండరీ గాయని ఆశా భోంస్లే



భారతీయ సంగీత ప్రపంచంలో ఓ శకం ముగిసింది. సుప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే ఇక లేరు. తీవ్ర అస్వస్థతతో శనివారం ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆశా భోంస్లే.. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. శనివారం తీవ్రమైన నీరసం, ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు ఐసీయూకి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె మరణ వార్తను కుమారుడు ఆనంద్ భోంస్లే, మనవరాలు జానై భోంస్లే ధృవీకరించారు. ఆమె పార్థివ దేహాన్ని సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అభిమానుల సందర్శనార్థం ఆమె నివాసంలో ఉంచనున్నారు. అనంతరం, సాయంత్రం 4 గంటలకు ముంబైలోని శివాజీ పార్కులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దిగ్గజ గాయని లతా మంగేష్కర్ కు ఆశా భోంస్లే స్వయానా సోదరి. బ్రిటీష్ ఇండియాలోని సాంగ్లీ స్టేట్ లో 1933 సెప్టెంబర్ 8న జన్మించారు. 1943లో ఆమె తన సంగీత ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఎనిమిది దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో 20కి పైగా భాషల్లో 12,000కు పైగా పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (2011)లో స్థానం సంపాదించారు. తెలుగులో కూడా ఆమె పాడిన ఎన్నో పాటలు విశేష ప్రజాదరణ పొందాయి. ఆమె మరణం భారత సంగీత ప్రపంచానికి తీరని లోటు.

## మీడియాపై అనసూయ సెటైర్.. మళ్లీ రాజుకున్న వివాదం

నటుడు శివాజీ, యాంకర్ అనసూయ భరద్వాజ్ మధ్య కొద్దిరోజులుగా సద్దుమణిగినట్లు కనిపించిన వస్త్రధారణ వివాదం మళ్లీ రాజుకుంది. అనసూయ తాజాగా చీరకట్టులో కనిపించడంపై ఓ మీడియా సంస్థ పెట్టిన క్యాప్షన్‌కు ఆమె ఇచ్చిన ఘాటు సమాధానం ఈ వివాదాన్ని మళ్లీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మార్చింది. తనదైన శైలిలో వ్యంగ్యంగా స్పందిస్తూ అనసూయ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇటీవల అనసూయ తన భర్తతో కలిసి సాంప్రదాయబద్ధంగా పట్టుచీరలో ఉన్న వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియోను ఓ న్యూస్ ఛానల్ తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేస్తూ, "శివాజీ దెబ్బతో పట్టుచీరలో తిరుగుతున్న అనసూయ" అంటూ ఓ క్యాప్షన్ జోడించింది. ఈ పోస్ట్ అనసూయ దృష్టికి వెళ్లడంతో ఆమె తీవ్రంగా స్పందించారు. ఆ మీడియా కథనాన్ని ఉద్దేశిస్తూ అనసూయ వ్యంగ్యంగా బదులిచ్చారు. "తప్పు తప్పు.. 'శివాజీ సృష్టించిన చీర అనే వస్త్రాన్ని ధరించి తిరుగుతున్న అనసూయ' అని కదా హెడ్డింగ్ ఉండాలి. ఎందుకంటే అంతకుముందు మేమంతా అసలు చీరలే కట్టుకోలేదు" అంటూ సెటైరికల్ కౌంటర్ ఇచ్చారు. ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే ఆమె కామెంట్ సెక్షన్‌ను లాక్ చేశారు. దీంతో నెటిజన్లు స్పందించే అవకాశం లేకుండా పోయింది. కొన్ని వారాల క్రితం 'దండోరా' అనే ఈవెంట్‌లో నటుడు శివాజీ మాట్లాడుతూ.. మహిళల వస్త్రధారణపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మహిళలు నిండుగా దుస్తులు ధరించినప్పుడే అందంగా ఉంటారని, శరీరం కనిపించేలా బట్టలు వేసుకోవడం సరికాదని అన్నారు. అలాంటి వారిని చూసి బయటకు నవ్వినా, లోపల మాత్రం విమర్శిస్తారని చెప్పడం తీవ్ర దుమారం రేపింది. ఆ సమయంలో శివాజీ వ్యాఖ్యలపై అనసూయ తీవ్రంగా స్పందించారు. మహిళలు ఎలాంటి దుస్తులు వేసుకోవాలో చెప్పడానికి మీరెవరని ప్రశ్నించారు. సమస్య దుస్తుల్లో లేదని, పురుషుల ఆలోచనా విధానంలో ఉందని ఘాటుగా బదులిచ్చారు. ఈ విషయంలో అనసూయకు పలువురు సినీ ప్రముఖులు, మహిళా సంఘాల నుంచి మద్దతు లభించింది. కొద్దిరోజులుగా ఈ వివాదం సద్దుమణిగినా, తాజాగా అనసూయ ఇచ్చిన కౌంటర్‌తో మళ్లీ వార్తల్లో నిలిచింది.





## డబ్బు కోసం కొత్త స్టైల్

సోషల్ మీడియాలో పాపులారిటీ సంపాదించడం ఒకెత్తయితే, దానిని క్యాష్ చేసుకోవడం మరో ఎత్తు. అయితే, డబ్బు కోసం సినీ సెలబ్రిటీలు ఎంచుకుంటున్న కొన్ని మార్గాలు ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. తాజాగా ప్రముఖ యాంకర్ విష్ణుప్రియ తన గ్లామర్ వీడియోల కోసం 'సబ్‌స్క్రిప్షన్' పద్ధతిని ప్రవేశపెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యువతను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆమెపై ఏకంగా క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులను ఆశ్రయించడం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు ఇలా వున్నాయి .. యాంకర్ విష్ణుప్రియ అంటే బుల్లితెర ప్రేక్షకులకు సుపరిచితమే. తన చలాకీతనంతో అందరినీ ఆకట్టుకునే ఈ భామ, గత కొంతకాలంగా సోషల్ మీడియాలో గ్లామర్ డోస్‌ను భారీగా పెంచేసింది. అయితే కేవలం ఫొటోలు, వీడియోలతో సరిపెట్టకుండా, తన గ్లామర్ ప్రదర్శనలను చూడాలంటే డబ్బులు చెల్లించి సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలంటూ ఇన్ స్టాగ్రామ్‌లో ప్రచారం చేయడం మొదలుపెట్టింది. గతంలోనే బెట్టింగ్ యాప్స్ వివాదంలో చిక్కుకున్న ఈమె, ఇప్పుడు ఇలా నేరుగా తన ప్రైవేట్ వీడియోల కోసం నగదు వసూలు చేయడం నెటిజన్లను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

విష్ణుప్రియ తీరుపై విద్యార్థి సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. శనివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సాయికుమార్ ఆధ్వర్యంలో నాయకులు సూర్యారావుపేట సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక సెలబ్రిటీలు సమాజానికి ఆదర్శంగా ఉండాలి కానీ, ఇలా డబ్బుల కోసం కక్కుర్తి పడి యువతను పక్కదోవ పట్టించడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు, అశ్లీలతను ప్రోత్సహిస్తున్న ఆమె ఇన్ స్టాగ్రామ్ ఖాతాను వెంటనే బ్లాక్ చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు.

## 'రాకాస' బ్లాక్‌బస్టర్ హిట్.. సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చిన మానస శర్మ

చిన్న సినిమాగా విడుదలైన 'రాకాస' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా అలరించడంతో పాటు కలెక్షన్ల పరంగానూ సత్తా చాటింది. ఈ విజయంతో 'రాకాస 2'పై ఆసక్తికర చర్చలు మొదలయ్యాయి. రీసెంట్‌గా జరిగిన సక్సెస్ సెలబ్రేషన్స్‌లో దర్శకురాలు మానస శర్మ సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చారు. "రాకాస 2 కచ్చితంగా ఉంటుంది. స్టోరీ స్ట్రక్చర్ సిద్ధంగా ఉంది. కానీ ఇంకా దాన్ని మరింత డెవలప్ చేయాలి" అని ఆమె తెలిపారు. ఈ వ్యాఖ్యలతో సీక్వెల్‌పై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. మొదటి భాగంలో హీరోగా నటించిన సంగీత్ శోభన్ 'రాకాస 2'లో కూడా కొనసాగుతాడా? అనే ప్రశ్నకు మానస శర్మ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. "అది కాలమే నిర్ణయిస్తుంది" అంటూ క్లియర్‌గా చెప్పకుండా తప్పించుకోవడంతో, ఈ విషయంపై మరింత సస్పెన్స్ నెలకొంది. ఆమె సమాధానం విని పక్కనే ఉన్న నిర్మాత నిహారిక కొణిదెల, హీరో సంగీత్ శోభన్ కూడా ఆశ్చర్యపోయారు. చందమామ కథ తరహాలో ఉన్న ఒక ఫాంటసీ అంశాన్ని నేటి తరానికి తగ్గట్లుగా హారర్, కామెడీ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి మానస శర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక హీరో హీరోయిన్లుగా నటించారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, జీ స్టూడియోస్ బ్యానర్లపై ఈ సినిమా నిర్మితమైంది. ఏప్రిల్ 3న విడుదలైన 'రాకాస' చిత్రం అద్భుతమైన స్పందనతో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. సుమారు రూ.15 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటికే రూ.19 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు సమాచారం. ముఖ్యంగా గెటప్ శ్రీను, వెన్నెల కిశోర్ల కామెడీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఓ గ్రామంలో ఉన్న కోటలో బ్రహ్మరాక్షసుడు నివసిస్తాడు. అతను బలి కోరినప్పుడల్లా గ్రామం నుంచి ఒకరిని పంపాలి. ఒక సందర్భంలో హీరో తన స్నేహితుడి కోసం కోటలోకి వెళ్లడం, అక్కడ జరిగే సంఘటనలు కథలో ప్రధానాంశం. హారర్, కామెడీ మేళవింపుతో ఈ కథ ప్రేక్షకులను కట్టిపడేసింది. 'రాకాస' సక్సెస్‌తో 'రాకాస 2'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కథను ఇంకా బలోపేతం చేసి, మరింత గ్రాండియర్‌గా సీక్వెల్‌ను తెరకెక్కించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ జయకేతనం

కరీంనగర్, ఏప్రిల్ 12: తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలు అత్యుత్తమ మార్కులతో అన్ని విభాగాల్లో విశేష ఫలితాలు సాధించాయి. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కె. పల్లవి, జి. హైంధవి, డి. ప్రణవి, వై. శ్రీ నిత్య తలా 996 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు. 15 మంది విద్యార్థులు 995కి పైగా, 202 మంది 990కి పైగా మార్కులు సాధించడం విశేషం. బైపీసీ విభాగంలో ఆర్. వైష్ణవి, కె. హారిక, నభిలాతాహేన్, ఎస్. బ్రహ్మణి, ఎస్. ఐశ్వర్య తలా 995 మార్కులు సాధించారు. 38 మంది విద్యార్థులు 990కు పైగా మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో కె. మానస 988 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో పి. బావోజ్ఞ 987 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో డి. వినిష, జి. అక్షర తలా 469 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. 61 మంది విద్యార్థులు 468కు పైగా, 176 మంది 467కు పైగా మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎస్. జాగృతి, ఏ. హస్విత, ఖాన్సా అలియా, జి. కావ్యశ్రీ తలా 439 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఎంఈసీ విభాగంలో ఎం. మహాలక్ష్మి 493 మార్కులు, సీఈసీ విభాగంలో వి. ధీక్షిత, అనామ్ మహ్రూజ్ తలా 494 మార్కులు సాధించారు. నాణ్యమైన బోధన, పటిష్ట ప్రణాళిక, విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఇటీవల ప్రకటించిన ఐఐటీ మెయిన్స్ ఫలితాల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబర్చారని, రాబోయే నీట్, ఈఏఎంసెట్ పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు.










# మాజీ ఏఎంసీ డైరెక్టర్ ను పరామర్శించిన రసమయి బాలకిషన్



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన బెజ్జంకి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల శ్రీకాంత్ మాతృమూర్తి మేకల కనకవ్వ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మానకొండూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి మేకల శ్రీకాంత్ ను పరామర్శించి , మృతురాలి చిత్రపటానికి పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి , వారికి మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని బీమా డబ్బులు చెల్లించిన శ్రీ రామాంజనేయ పొదుపు సంఘం




జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని దాచారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన వడ్లకొండ శ్రీహర్ష , తండ్రి శ్రీనివాస్ కు శ్రీ రామాంజనేయ పురుషుల పొదుపు సంఘం డబ్బులు ఆదివారం అందించినట్లు సంఘ సభ్యులు పత్రిక ప్రకటనలో తెలిపారు. అభయ నిధి బీమా, మొదటి సామూహిక,రెండవ సామూహిక బీమా పథకం డబ్బులు, దహన సంస్కరణ ఖర్చులు, మృతుని పొదుపు డబ్బులు, బోనస్ డబ్బులు, సంఘానికి మృతుడు చెల్లించే డబ్బులు పోను మొత్తం 96,215 రూపాయల మొత్తాన్ని మృతుడి తండ్రికి అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోహెడ సమితి అధ్యక్షులు పిల్లి ప్రభాకర్, సంఘం ఉపాధ్యక్షులు ఎండి ఖాసీం, పాలకవర్గ సభ్యులు బొడిగె సంపత్ కుమార్, కూన రాజయ్య, దీటి మల్లేశం, మ్యాకల ఐలయ్య , కొలిపాక రాజు, మ్యాకల ఐలయ్య, బోడిగే పరశురాములు, వడ్లకొండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గుగ్గిళ్లలో చలివేంద్రం ఏర్పాటు




జనత న్యూస్ బెజ్జంకి: మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో దూశెట్టి వాసవి –మహేందర్ రెడ్డి సహాయ సహకారంతోఆదివారం గ్రామ పంచాయతీ ఆవరణలో గుగ్గిళ్లహాసర్పంచ్ గుగ్గిళ్ళ మల్లయ్య,– ఉప సర్పంచ్ దుగ్యని లావణ్య, బాలవికాస సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని బాటసారులకు,ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన బాలవికాస సంస్థ ప్రతినిధులకు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ ప్రతినిధులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫలితాలలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు




జనత న్యూస్ బెజ్జంకి : ఆదివారం వెలువడిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మండల కేంద్రంలో గల ప్రభుత్వ కళాశాల, ఎల్లంపల్లి ఆదర్శ కళాశాల విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా కళాశాల ప్రిన్సిపల్స్ ఎ. దేవ స్వామి, ఎం. సంగీత లు పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ద్వితీయ సంవత్సరం రిజల్ట్ 60 శాతం నమోదు కాగా , ఎంపీసీ 2 విభాగంలో 924 మార్కులతో వి.ఉమేష్ చంద్ర , బైపిసి 2 విభాగంలో 918 మార్కులతో లిఖిత, ఒకేషనల్ విభాగంలో 816 మార్కులతో బి. సరిత మంచిగా ప్రతిభ కనబరచగా, అలాగే ఆదర్శ కళాశాలలో ఎంపీసీ 2 విభాగంలో 922 మార్కులతో ఎం.వైష్ణవి, బైపీసీ విభాగంలో వి. మనీషా 875 మార్కులు పొందినట్లు తెలిపారు. విద్యార్థులు సాధించిన ఫలితాల పట్ల ఆయా కళాశాలల అధ్యాపకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ జయంతి బహిరంగ సభను విజయవంతం చేయండి

**బీఎస్పీ మండల అధ్యక్షులు ఎనగందుల శ్రావణ్**




చిగురుమామిడి,జనత న్యూస్: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు ఎనగందుల శ్రావణ్ పిలుపునిచ్చారు. ఆదివారం సుందరగిరి అంబేద్కర్ కూడలిలో సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏప్రిల్ 14న కరీంనగర్ పట్టణంలోని జ్యోతిరావు పూలే సర్కస్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ అందించిన రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మండలంలోని గ్రామాల నుంచి యువకులు, పార్టీ శ్రేణులు, అంబేద్కర్ అభిమానులు భారీగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు వి తిరుపతి, వి రాములు, ఎం సమ్మయ్య, వి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భరోసా హాస్పిటల్స్‌కు ప్రతిష్టాత్మక అవార్డు



హైదరాబాద్, ఏప్రిల్ 12: హైదరాబాద్‌లో నిర్వహించిన ఛాచీచీ మహా అవార్డ్సులో "బెస్ట్ సైకియాట్రీ అండ్ డీ–అడిక్షన్ సెంటర్ హాస్పిటల్" అవార్డును భరోసా హాస్పిటల్స్ సొంతం చేసుకుంది. ఈ అవార్డును సంస్థ అధినేత డా. ఉదయ్ కిరణ్, గౌరవ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా స్వీకరించారు. మానసిక ఆరోగ్యం, వ్యసన విముక్తి సేవల్లో విశేష కృషి చేస్తున్న భరోసా హాస్పిటల్స్ అన్ని వయస్సుల వారికి సమగ్ర వైద్య సేవలు అందిస్తూ తెలుగు రాష్ట్రాల్లో విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా డా. ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య రంగంలో నాణ్యమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని, వ్యసన విముక్తి కోసం సమర్థవంతమైన చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. భరోసా హాస్పిటల్స్ శాఖలు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్, కొత్తపేట్ ప్రాంతాల్లో పనిచేస్తున్నాయి. అత్యవసర సమాచారం కోసం 95050 58886 నంబర్‌ను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా చింతకుంట ఉపమండల హిందూ సమ్మేళనం





కరీంనగర్, ఏప్రిల్ 12: చింతకుంట ఉపమండలంలోని చింతకుంట, కమాన్‌పూర్, మల్కాపూర్, లక్ష్మీపూర్, బద్దిపల్లి గ్రామాల హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమ్మేళనంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బౌద్ధిక ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ సమాజంలో కులాల పేరుతో విభజనలు పెరుగుతున్న నేపథ్యంలో హిందువులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమని తెలిపారు. హిందూ సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాల ద్వారా సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, సంస్కృతి సాంప్రదాయాలు, పౌర నియమావళి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ సమ్మేళనానికి సభాధ్యక్షుడిగా న్యాలమడుగు శంకరయ్య వ్యవహరించగా, ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ ముక్తానంద స్వామి పాల్గొన్నారు. రాష్ట్ర సేవికా సమితి జిల్లా సహ కార్యవాహిక కామారపు మంజుల, వివిధ గ్రామాల ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఇంటర్ ఫలితాల్లో ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

చిగురుమామిడి,జనత న్యూస్: ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చిగురుమామిడి మండలం ముల్కనూర్ తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులైనప్పటికీ, క్రమశిక్షణతో కూడిన పట్టుదలతో చదివి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ మార్కులు సాధించి తమ పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. సి.ఈ.సి విభాగంలో ఇ. అక్షిత 913 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, బై.పి.సి విభాగంలో ఏ. శ్రీజ 901 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. అదేవిధంగా ఎం.పి.సి విభాగంలో కే. లక్ష్మీ ప్రసన్న 824 మార్కులు సాధించి మెరిసింది.ద్వితీయ సంవత్సరంతో పాటు ప్రథమ సంవత్సర ఫలితాల్లోనూ విద్యార్థులు అదే జోరును కొనసాగించి పోటాపోటీగా మార్కులు సాధించారు. ఎం.పి.సి విభాగంలో కే. సిరి 448 మార్కులతో సత్తా చాటగా, సీ.ఈ.సిలో ఈ. వైష్ణవి 418 మార్కులు, బై.పి.సిలో ఎస్. కీర్తన 371 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.విద్యార్థుల విజయాలపై పాఠశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో విద్యార్థులు మరింత శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి దిశానిర్దేశం చేసిన అధ్యాపక బృందాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# నన్నే బ్లాక్మెయిల్ చేశాడు

## డబ్బు ఇవ్వనందుకే నాపై తప్పుడు ప్రచారం

## న్యాయవాది సుబ్బారావుపై పోలీసులకు ఫిర్యాదు చేసిన మంగ్లీ్ల మీడియాతో మాట్లాడుతూ కంటతడి



**హైదరాబాద్ :** అడ్వకేట్ సుబ్బారావు తనను డబ్బు డిమాండ్ చేశారని డబ్బు ఇవ్వనందుకే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ప్రముఖ సింగర్ మంగ్లీ ఆరోపించారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబం ధం లేదని, బిగ్ బాస్ కు వెళ్లేందు కుఫేమస్ కావాలని చూస్తున్నారని ఆరోపించారు. మైక్రో ఫైనాన్స్ పేరిట రూ. 10కోట్ల మేర మోసం చేసినట్లు మంగ్లీ, ఆమె సోదరుడితో మరో ముగ్గురిపై న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం పంజాగుట్ట పీఎస్కు వచ్చిన మంగ్లీ.. న్యాయవాది సుబ్బారావుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన పేరుతో ఎవరెవరో డబ్బులు వసూలు చేస్తున్నారంటే అవన్నీ తనకు తెలియడానికి నేనైమైనా దేవతనా అని ప్రశ్నించారు. తాను మామూలు మనిషినే అన్నారు. తనకు విషయం తెలియగానే బాధితులకు న్యాయం చేయమని పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పారు. తాను కష్టపడి ఈ స్థాయికి వచ్చానని, వచ్చిన మూలాలను మర్చిపోలే నన్నారు. తనకు పాటలు పాడడం మాత్రమే తెలుసని తన ప్రపంచం అదేనని చెప్పారు. తనకు డబ్బుకాదు వ్యక్తిత్వం ముఖ్యం అన్నారు. డబ్బే ముఖ్యం అను కుంటే 2023 తెలంగాణలో, 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తనకు రాజకీయ ప్రచా రం చేస్తే కోట్లకు కోట్లు ఇస్తామని ఆఫర్ చేసినా వాటిని తిరస్కరించానని అన్నారు. ఎవరినో చూపిస్తూ తన తమ్ముడు అని ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ వ్యవహారంతో తన పాత్ర లేదని ఒక వేళ ఉందని తేలితే అందుకు దేనికైనా సిద్ధం, కానీ ఈ కేసులో నా ప్రమేయం లేదని తేలితే సుబ్బారావు ను ఏం చేస్తారని ప్రశ్నించారు. మైక్రో ఫైనాన్స్ బాధితుల తరపున పోరాడతానని, మంగ్లీ కంటతడిపెట్టుకున్నారు. సోషల్ మీడియా శాపంగా మారుతుందని ఏనాడూ అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కల్పించాలి

## సబ్ కోటా కల్పించే వరకు ఉద్యమిస్తాం

## నేడు అమరవీరుల స్థూపం వద్ద నిరసన

## బీసీ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్ :** బీసీ మహిళలకు ప్రత్యేకసబ్ కోటా కల్పించకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును ఏ రాజకీయ పార్టీ కూడా ఆమోదించకూడదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బీసీ మహిళల హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకునే ఏ నిర్ణయానికైనా దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహిళా బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు తమ స్పష్టమైన వైఖరిని ప్రకటించి, బీసీ మహిళల సబ్‌కోటా అంశంపై పార్లమెంట్లో గట్టిగా నిలబడాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించేవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్లోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన, ఏప్రిల్ 16న ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి చేపట్టను న్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్లో నివాళులు అర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. పూలే ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావడమే నిజమైన నివాళి అని అన్నారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల సాధికారత పూలే ప్రధాన సిద్ధాంతాలని గుర్తుచేశారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో నిర్వహించనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లును ఆమోదించే ముందు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆయన కోరారు.

# తెలికుల గాండ్ల కులాలను ఆదుకోవాలి

## బీసీల్లోని అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక గుర్తింపునివ్వాలి

## సంఘం భవనానికి 500 గజాల స్థలం కేటాయించాలి

## రజతోత్సవ వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్

**కూకట్పల్లి :** బీసీల్లో అత్యంత వెనుకబడి, పేదరికంలో మగ్గు తున్న తెలికుల గాండ్ల కులాలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి ఆదుకోవాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సంఘం సామాజిక కార్యకలాపాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 500 గజాల స్థలాన్ని కేటాయించడంతో పాటు, కులస్తుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక రాయితీలు కల్పించి, కార్పొరేషన్ ద్వారా తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆదివారం మూసాపేటలోని ఆంజయ్యనగర్ సీతారాముల కళ్యాణ మండపంలో భాగ్యనగర్ తెలుగురిగాండ్లసంక్షేమ సంఘం రజతోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడు రామారావు. అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తేలుగుల గాండ్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా పోరాడతానని భరోసా ఇచ్చారు. గత పాతికేళ్లుగా తమసంఘం ఎందరో పేద కుటు ంబాలకు అండగా నిలిచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సంఘం అధ్యక్షుడు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపరులు కుసుమ అప్పలస్వామి, వాసుదేవ రావు, రామకృష్ణ, సెక్రటరీ కృష్ణ ఉపాధ్యక్షుడు పూర్ణ రావు, జాయింట్ సెక్రెటరీ మూర్తి, కోశాధికారి మోహన్ రావు, ముఖ్య సభ్యులు కర్లపూడి జోగారావు, సంజీవి మోహన్ రావు, అతిథులు కొలతలు లక్ష్మణరావు, మెడికేర్ ఉమెన్స్ చైల్డ్ వరలక్ష్మి, వి. రాజు, కృష్ణ అంగూర్ నరసింహామూర్తి పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు.. నేను గ్యారంటీ!

## చిగురుమామిడిలో మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా

## రైతులకు రూ. 40.80 లక్షల విలువైన వ్యవసాయ యంత్రాల పంపిణీ

## స్కూల్ స్థల పరిశీలన





చిగురుమామిడి,జనత న్యూస్: సంప్రదాయ పంటల సాగుతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు రైతులకు బంగారు భవిష్యత్తును అందిస్తుందని, ఈ పంట ద్వారా వచ్చే అధిక లాభాలకు తానే గ్యారంటీ ఇస్తున్నానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 24 మంది రైతులకు రూ. 40.80 లక్షల విలువైన రోటావేటర్లు, బెయిలర్లు, పవర్ స్ప్రేయర్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. సాగులో మార్పు రావాలని, ప్రతి చిన్న గ్రామంలో కనీసం 50 ఎకరాలు, పెద్ద గ్రామాల్లో 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఐదు ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులు ఈ పంటపై దృష్టి సారించాలని, తాను కూడా సాగు చేసేందుకు భూమిని అన్వేషిస్తున్నట్లు వెల్లడించారు. అశ్వరావుపేట రైతుల స్ఫూర్తితో ముందుకు సాగాలని, నర్మెట్టలో కొత్తగా ప్రారంభించిన ఫ్యాక్టరీ ద్వారా కొనుగోలు సౌకర్యం ఉందని వివరించారు. కోతుల సమస్య, ప్రకృతి వైపరీత్యాల ఇబ్బంది ఉండదని, అంతర పంటల ద్వారా కూడా ఆదాయం పొందవచ్చని సూచించారు. వ్యవసాయ యంత్రాలు కావాల్సిన వారు అధికారులకు దరఖాస్తు చేసుకుంటే అదనంగా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఒకటి నుంచి 12వ తరగతి వరకు కార్పొరేట్ స్థాయిలో ఒకే చోట విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు, హుస్నాబాద్ ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు సహకరించాలని, బాధితులకు త్వరలోనే పరిహారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, తహసిల్దార్ ముద్దసాని రమేష్, మండల వ్యవసాయ అధికారి పూర్ణచందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నియోజకవర్గంగా హుస్నాబాద్

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులకు వేగం

## చెక్‌డ్యాం, చెరువుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## అర్బన్ ఫారెస్ట్, మౌలిక వసతులపై మంత్రి సమీక్ష

## రైతులకు కూరగాయల సాగు, ఆయిల్ ఫామ్‌పై సూచనలు





హుస్నాబాద్,జనత న్యూస్: నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పర్యటనలో భాగంగా హుస్నాబాద్ మండలం కూచనపల్లిలో రూ. 21.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న మర్రి పంపు చెక్‌డ్యాం ఫీడర్ చానెల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని కొత్త చెరువు, ఎల్లమ్మ చెరువు, పల్లె చెరువు అభివృద్ధి పనులను పరిశీలించి, కట్టల సుందరీకరణ, గ్రీనరీ, ఓపెన్ జిమ్, వ్యూ పాయింట్ల ఏర్పాటుపై అధికారులకు సూచనలు ఇచ్చారు. డ్రైన్ నీరు చెరువుల్లోకి కలవకుండా ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లలగడ్డ వద్ద అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులను పరిశీలించిన మంత్రి, గ్రీన్ లేన్లు, ట్రెక్కింగ్ మార్గాలు, చిల్డ్రన్ పార్క్, వాచ్ టవర్లు, కేబుల్ బ్రిడ్జి వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా అర్బన్ ఫారెస్ట్, ఇంజనీరింగ్ కాలేజీ, రవాణా శాఖ కార్యాలయం, నాలుగు లేన్ రహదారుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉపాధి అవకాశాల పెంపు కోసం ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకువస్తున్నామని వెల్లడించారు. పోతారం (జె) గ్రామంలో వర్షాధారిత పంటల అభివృద్ధి పథకం కింద రైతులకు కూరగాయల పెట్టెలు పంపిణీ చేసిన మంత్రి, రైతులు కూరగాయలు, ఆయిల్ ఫామ్, తేనెటీగల పెంపకం వంటి అధిక ఆదాయం వచ్చే పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. హుస్నాబాద్‌లో కూరగాయల కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, మాజీ జిల్లా గ్రంధాల చైర్మన్ కెడం లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు, సర్పంచ్ లు పద్మ జైపాల్ రెడ్డి, స్వరూప, కౌన్సిలర్లు, అటవీశాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com